మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 179 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

శుక్రవారం 30 ఆగష్టు 2024

ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక

విలేఖరులు కావలెను
ప్రజా మంటలు జాతీయ దినపత్రికలో నిర్భయంగా
వార్తలు, విశ్లేషణలు రాయగల యువకులు విలేఖరులు
చిత్తశుద్ధితో పనిచేయగల వారు,
మీ పూర్వ అనుభవంతో సంప్రదించండి.
వివరాలకు కింది ఫోన్ నం లను సంప్రదించండి.
9989326427, 8103194733.

## ఇక హైడ్రా.. మరింత పదను

- మరిన్ని అధికారాలు అప్పగించే దిశగా ప్రభుత్వం

హైదరాబాద్, (ప్రజా మంటలు):
ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు సిఎస్ శాంతికుమారి తెలిపారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర హైకోర్టు మిగతా 2లో..

# అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదు

- అవినీతి అధికారులపై కన్నేయండి
- ఏసీబీ, విజిలెన్స్‌కు సీఎం రేవంత్ ఆదేశాలు
- ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు



హైదరాబాద్, (ప్రజా మంటలు):
హైడ్రా పేరు చెప్పి కొందరు అవినీతికి పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డుపెట్టుకొని డబ్బులు అడుగుతున్నట్లు తెలిసిందన్నారు. అమాయకులను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్నారని, కొన్ని చోట్ల రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులపై కూడా ఫిర్యాదులు వచ్చాయని సీఎం చెప్పారు. అక్రమంగా డబ్బు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసూళ్లకు పాల్పడే వారిపై దృష్టి పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. ఇదిలావుంటే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు స్వేచ్ఛ ఉండటంతో జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తుంది. మిగతా 2లో..

## సీఎం సోదరుడు తిరుపతిరెడ్డికి హైడ్రా నోటీసులు

- ఆయన నివాసం దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు గుర్తింపు
- నిబంధనల ప్రకారం లేకుంటే కూల్చేయండి
- కొనుగోలు చేసేటప్పుడు బఫర్ జోన్‌లో ఉందని చెప్పలేదు
- భారాస నేతలు నన్ను లక్ష్యంగా చేసుకొని సొసైటీ వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు
- 'హైడ్రా' నోటీసులపై స్పందించిన సీఎం రేవంత్ సోదరుడు

హైదరాబాద్, (ప్రజా మంటలు):
సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటికి 'హైడ్రా' అధికారులు నోటీసులు అంటించారు. మాదాపూర్‌లోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో ఆయన నివాసముంటున్నారు. ఆ ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు మిగతా 2లో..

## అవినీతి అధికారులపై 'హైడ్రా' కొరడా

- ఆరుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు సిఫారసు

హైదరాబాద్, (ప్రజా మంటలు):
హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులకు సిద్ధమైంది. ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫారసు చేసింది. హెచ్‌ఎండీఏలో అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారుల జాబితాను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అక్రమ నిర్మాణదారులకే కాదు.. నిబంధనలకు నీళ్లొదిలిన అధికారులకూ హైడ్రా సెగ తగిలింది. చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రా పెద్దఎత్తున కూల్చివేయిస్తున్న విషయం తెలిసిందే. అయితే కూల్చివేతలు చేపట్టిన ప్రాంతాల్లో నాటి నుంచి విధులు నిర్వహించిన మిగతా 2లో..



## 'నేతన్నకు చేయూత'కు రూ.90కోట్లు విడుదల

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

వార్తా 2లో..

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పూర్తి స్థాయిలో అమలు

- అందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి
- దళిత గిరిజన జీవితాల్లో మార్పు తీసుకొస్తాం
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



వార్తా 2లో..

## పాలిట్రిక్స్

రుణమాఫీ 'కథ' ముగిసే
హైడ్రాకు తెరలేపెను ,
దానిని మత్వరించ
ప్రజాపాలన అంటుండెను !

అధికారంలో ఉన్నప్పుడు
అన్ని 'సాధ్యమే' కాబోలు,
నొప్పించక తానొవ్వక,సామ
దాన భేద దండోపాయాలు !

- న్యాలకంటి నారాయణ
9346200066

## కేసీఆర్‌ను కలిసిన కవిత



గజ్వేల్ (ప్రజా మంటలు):
ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ వచ్చిన తరువాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ని గురువారం కలిశారు. హైదరాబాద్ నుంచి ఉదయాన్నే బయల్దేరిన ఆమె ఎర్రవల్లిలో ఉన్న ఫాంహౌజ్‌కి చేరుకున్నారు. ఆమె వెంట భర్త అనిల్, కుమారుడు కూడా ఉన్నారు. ఆమెకు కేసీఆర్ కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. కవితకు బెయిల్ రావడంపై కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్.. కవితను చూసిన వెంటనే ఆమెను గుండెలకు హత్తుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం

## తెలంగాణతోపాటు పలు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు

ఢిల్లీ (ప్రజా మంటలు):
దేశ రక్షణ రహస్యాలను పాక్ గూఢచర్య సంస్థ సాయంతో లీక్ చేస్తున్నారన్న ఆరోపణలపై నమోదైన కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ సహా ఏడు రాష్ట్రాల్లో గురువారం సోదాలు చేపట్టింది. భారత్‌లో గూఢచర్యానికి పాల్పడేందుకు పాక్ ఏజెంట్ల నుంచి డబ్బులు అందుకున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తుల నివాసాల్లో ఎన్ఐఏ బృందాలు ఈ సోదాలు చేపట్టినట్లు తెలిపింది. రక్షణశాఖ రహస్యాలను చేరవేసే కేసుకు సంబంధించి తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, హరియాణా రాష్ట్రాల్లోని 16 చోట్ల విస్తృత సోదాలు చేపట్టాం” అని ఎన్ఐఏ ప్రకటనలో వెల్లడించింది. 22 మొబైల్ ఫోన్లు, కీలక సమాచారం ఉన్న దస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. భారత నౌకాదళానికి చెందిన కీలక సమాచారాన్ని తెలుసుకునేందుకు శత్రుదేశం పన్నిన కుట్ర 2021లో వెలుగు చూసింది. ఈ గూఢచర్యం కేసులో ఐఎస్ఐ ఏజెంట్ల హస్తం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతరం 2023లో ఈ కేసు ఎన్ఐఏకి చేరింది. దీంట్లో పాకిస్థానీ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు తేలింది. ఈ కేసులో ఇప్పటికే పలు అనుబంధ ఛార్జిషీట్లు కూడా దాఖలు చేసింది.

## ప్రేమోన్మాది ఘాతుకం

- గచ్చిబౌలిలో యువతి దారుణ హత్య
- ఆపై తాను ఆత్మహత్యాయత్నం
- పరిస్థితి విషమం

హైదరాబాద్, (ప్రజా మంటలు):
హైదరాబాద్ గచ్చిబౌలిలో ప్రేమోన్మాది వీరంగం సృష్టించాడు. పెండ్లికి నిరాకరించిందని యువతిని దారుణంగా హత్యచేశాడు. అడ్డుకోబోయిన ముగ్గురు యువతులను గాయపరిచాడు. అనంతరం అతడూ ఆత్మహత్నం చేశాడు. బెంగాల్‌కు చెందిన గ్రీష్మ అనే యువతి గచ్చిబౌలిలోని గోపన్‌పల్లి తండాలో ఉంటూ నల్లగండ్లలో బ్యూటీషియన్‌గా పనిచేస్తున్నది. ఆమె గతంలో పనిచేసిన చోట కర్ణాటకలోని బీదర్‌కు చెందిన రాకేశ్‌తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో వారిద్దరు దగ్గరయ్యారు. అయితే కొన్నిరోజులుగా అతడిని గ్రీష్మ దూరం పెడుతూ వస్తున్నది. ఈ క్రమంలో బుధవారం రాత్రి గోపన్‌పల్లిలోని గ్రీష్మ ఇంటికి వెళ్లిన రాకేశ్.. తనను పెండ్లి చేసుకోవాలని పట్టుబడ్డాడు. దీనికి ఆమె తిరస్కరించడంతో కూరగాయలు కోసే కత్తిలో ఆమెను పొడిచేశాడు. తీవ్రంగా గాయపడిన ఆమె మృతిచెందింది. అడ్డుకోబోయిన ఆమె స్నేహితురాళ్లను కూడా పొడిచాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా చేరుకుని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. కాగా, కనకమామిడి వద్ద విద్యుత్ స్తంభం ఎక్కి రాకేశ్ ఆత్మహత్యా యత్నం చేశాడు. విద్యుదాఘాతంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడిని దవాఖానకు తరలించారు. అయితే ప్రస్తుతం రాకేశ్ పరిస్థితి విషమంగా ఉనన్నట్లు తెలుస్తున్నది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా నాడి






## కవిత బెయిల్‌పై సీఎం రేవంత్ వ్యాఖ్యలు

- సుప్రీం ఆగ్రహం

ఢిల్లీ (ప్రజా మంటలు):
ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయంలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీం ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. కేసీఆర్, కేంద్రంలోని అధికార బీజేపీ మధ్య డీల్ కుదరడంతోనే బెయిల్ వచ్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ స్పందించింది. వ్యక్తులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొనినిందితులకు తాము బెయిల్ ఇస్తామా అని ప్రశ్నించింది. 2015 నాటి ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని మిగతా 2లో..

## లైంగిక వేధింపుల కేసు.. బ్రిజ్ భూషణ్‌కు చుక్కెదురు


- తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు



ఢిల్లీ (ప్రజా మంటలు):
భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. భారత మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ మిగతా 2లో..

## అపరకుబేరుడిగా అదానీ

- అంబానీని దాటేసి అగ్రస్థానంలోకి..



ముంబయి (ప్రజా మంటలు):
అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ భారత అపర కుబేరుల జాబితాలో అగ్ర స్థానంలో నిలిచారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీని దాటేసి తొలి స్థానం దక్కించుకున్నారు. ఈమేరకు హురూన్ ఇండియా రిచ్ లిస్ట్‌ను వెలువరించింది. గత ఐదేళ్లుగా దేశంలో బిలియనీర్లు పెరుగుతున్నారని నివేదిక పేర్కొంది. దేశంలో మొత్తం 334 మంది బిలియనీర్లు ఉన్నారని, ఏడాదిలో 29 శాతం పెరుగుదల నమోదైందని తెలిపింది. అదే సమయంలో చైనాలో వీరి సంఖ్య 25 శాతం మేర తగ్గిందని పేర్కొంది. జులై 31 నాటి గణాంకాలను ఆధారంగా చేసుకొని ఈ నివేదికను రూపొందించింది. మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

## అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదు

తన, మన అనే భేదం లేకుండా అక్రమణ అని తేలితే చాలు యాక్షన్‌లోకి దిగి పని పూర్తి చేస్తోంది. గంటల వ్యవధిలో పెద్ద పెద్ద భవంతులను నేలమట్టం చేస్తోంది. హైడ్రా దూకుడుతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుండి వచ్చి తమ అక్రమ కట్టడాలను నేల మట్టం చేస్తారోనని భయంతో గజ గజ వణికిపోతున్నారు అక్రమణదారులు. ఏర్పాటైన రోజుల వ్యవధిలోనే తన విధానమేంటో స్పష్టం చేసిన హైడ్రా.. సామాన్య ప్రజల నుండి బడా నేతలు, సెలబ్రెటీలకు చెందిన అక్రమ కట్టడాలను కూల్చి పడేసింది. అయితే, కూల్చివేతల సమయంలో కొన్ని చోట్ల హైడ్రాకు ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. అధికారులు అనుమతి ఇస్తేనే తాము నిర్మించుకున్నామని.. ఇందులో తమ తప్పేముందని హైడ్రా అధికారులను నిలదీస్తున్నారు పలువురు నిర్మాణదారులు.

**దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో పలు కట్టడాలకు అందచేత**

చెరువుల కబ్జాలపై రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు అందజేసింది. శేరిలింగంపల్లి మండల పరిధిలోని 5 చెరువుల పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలకు నోటీసులు జారీ చేసింది. 5 చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేసింది. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ,కావూరి హిల్స్, అమర్ సొసైటీ వాసులకు 77 నోటీసులు అందజేసింది. పలు ఇళ్లకు నోటీసులను సైతం శేరిలింగంపల్లి రెవెన్యూ సిబ్బంది అంటించారు. నెల రోజుల గడువు ఇస్తూ ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను స్వచ్ఛందంగా కూల్చివేయాలని నోటీసుల్లో అధికారులు స్పష్టం చేశారు. దుర్గం చెరువులో ఒక్కరోజే నాలుగు కాలనీల్లోని వందల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు రేవంత్ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వాల్టా చట్టంలోని సెక్షన్ 23(1) కింద నోటీసులు జారీ చేయడం జరిగింది. యజమానులు కూల్చుకుంటే ఓకే.. లేని పక్షంలో తామే కూల్చివేతలు చేపట్టాల్సి ఉంటుందని నోటీసుల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత పెద్దగా బయటకు వచ్చింది లేదు. కార్యాలయంలోనే ఉంటూ అధికారులతో సమావేశాల మీద సమావేశాలు నిర్వహిస్తున్నట్టుగా వార్తలొచ్చాయి. అందరూ అనుకున్నట్టే జరిగింది. మరో బాంబ్ పేల్చేందుకు కాస్త సమయం తీసుకుంటున్నారని అంతా భావించారు. చివరకు అదే జరిగింది. మొత్తానికి హైడ్రా పెద్ద బాంబే పేల్చింది. చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేయడమే కాకుండా 'మీరు కూల్చేస్తారా? లేదంటే మమ్మల్ని కూల్చేయమంటారా?' అంటూ అల్టిమేటమ్ జారీ చేశారు. చెరువుల కబ్జాలపై సీరియస్‌గా ఉన్న రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయాలకు ఏమాత్రం వెనుకాడటం లేదు.

## అవినీతి అధికారులపై 'హైడ్రా' కొరడా

సంబంధిత అధికారుల వివరాలను సేకరిస్తున్నట్టు సమాచారం. ఇప్పటివరకు 18 ప్రాంతాల్లో చిన్నా పెద్దవి కలిపి సుమారు 200కి పైగా నిర్మాణాలు కూల్చివేసినట్లు అధికారుల సమాచారం. 50 ఎకరాల వరకు ప్రభుత్వ, చెరువుల భూములను పరిరక్షించినట్లు హైడ్రా అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఆయా ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ అధికారుల పాత్రపై అధికారులు ఆరా తీస్తున్నారు.పలుచోట్ల చాలామంది చెరువులను ఆక్రమించుకుని భారీ నిర్మాణాలు చేపట్టిన విషయం ప్రభుత్వానికి తెలియంది కాదు. పర్యవేక్షణ అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో చేపడుతున్న నిర్మాణాలు నిబంధనల మేరకు జరుగుతున్నాయా? లేదా? అన్నది తనిఖీ చేయాల్సి ఉంటుంది. అనుమతులు లేని పక్షంలో కూల్చివేతలు చేపట్టాలి. పర్యవేక్షణ అధికారులే కాదు ప్రతి విభాగంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు కూడా నిర్మాణాలపై ఓ కన్నేసి ఉంచాల్సిన బాధ్యత ఉంది. కొన్ని ప్రాంతాల్లో సర్వే నంబర్లు వేరుగా వేసి నిర్మాణ అనుమతులు తీసుకున్నట్లు కూడా హైడ్రా అధికారులు గుర్తించారు. అనుమతులు జారీచేసే ముందు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. అలాచేస్తే సర్వే నంబరు సరైనదా? కాదా? గుర్తించడం అధికారులకు పెద్ద కష్టమైన పనేమీ కాదు. ఈ మేరకు అక్రమ నిర్మాణాలకు సంబంధించి.. ఆయా ప్రాంతాల్లో పనిచేసిన అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహించడంలో నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో నిబంధనలను అమలు చేయని అధికారుల లెక్కలు తేల్చాల్సి ఉంది.

## ఇక హైడ్రా.. మరింత పదను

### - మరిన్ని అధికారాలు అప్పగించే దిశగా ప్రభుత్వం

జారీ చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా,ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చర్చించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆస్తుల పరిరక్షణకై హైడ్రాకు మరిన్ని అధికారులను,సిబ్బందిని అప్పగించేందుకు చేపట్టాల్సిన్న చర్యలపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంటలీజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండీఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అడ్వకెట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఎసిబి డైరెక్టర్ తరణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్బంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ, పంచాయితీ రాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీనిని నివారించటానికి, ఓ.ఆర్.ఆర్.పరిధిలో అన్ని విధాలా ఆక్రమణల తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. జీ.హెచ్,ఎంసీ, ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ ఆక్ట్, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారి చేసే అన్ని రకాల నోటీసులు, తొలగింపులన్నీ పూర్తిగా ఒకే విభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్టు వివరించారు. హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని త్వరలోనే కేటాయించనున్నట్టు తెలిపారు. ఎఫ్.టీ.ఎల్, నాలా ఎంక్రోచ్మెంట్, , ప్రభుత్వ కాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణ లను హైడ్రా పరిధిలోకి తేనున్నామని చెప్పారు. గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుండి హైడ్రా పరిధిలోకి తేనున్నామని వెల్లడించారు. హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాటయ్యాయని, వీటిని మరింత బలోపేతం చేయాడానికి కావాల్సిన పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుండి అధికారులు, సిబ్బందిని త్వరితగతిన కేటాయించనున్నట్టు సి.ఎస్. తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిలా కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన కవిత



ఆమె కేసీఆర్ పాదాలకు నమస్కరించారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలవ్వడం, మరోవైపు కవిత అరెస్ట్, ఇంకోవైపు లోక్ సభ ఎన్నికల్లో సున్నా సీట్లకు పరిమితం కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరాశలో మునిగిపోయాయి. అయితే చాన్నాళ్ల తరువాత కేసీఆర్ ముఖంలో ఇవాళ ఉత్సాహం, సంతోషం కనిపించిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. కవితను అక్రమంగా నిర్బంధించారని చివరికి సత్యమే గెలిచిందని చెబుతున్నారు. కవిత రాకతో ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు. అయితే జీవన్ రెడ్డి కవిత కాళ్లకు నమస్కారం చేయడం విమర్శలకు దారితీస్తుంది. కవిత ఇంట్లోకి ప్రవేశించే ముందు అక్కడే ఉన్న జీవన్ రెడ్డి ఆమెకు పాదాభివందనం చేశారు.

## 'నేతన్నకు చేయూత'కు రూ.90కోట్లు విడుదల

### - మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్, (ప్రజా మంటలు): చేనేత కార్మికులలో పొదుపు భద్రతా భావాన్ని పెంపొందించుటకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత పథకానికి సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన నిధులతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా ముఖ్యమంత్రి చొరవతో ఏకమొత్తంగా రూ.90 కోట్లను నేతన్నకు చేయూత కింద విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంత్రి గురువారం నాడు ఒక ప్రకటనలో నేతన్నల చేయూత నిధుల వివరాలను వెల్లడించారు. ఈ పథకం సెప్టెంబర్ 2021 నాడు మొదలై ఆగస్టు 2024 న ముగియనుందని, ఈ నిధుల విడుదల ద్వారా 36,133 మంది చేనేత కార్మికులు లబ్ధిపొందుతారని తెలిపారు. ఈ పథకంలో చేనేత కార్మికులు ,అనుబంధ కార్మికులు తమ నెలసరి వేతనంలో 8 శాతం వాటా జమచేసినట్లైతే ప్రభుత్వం తమ వాటాగా 16 శాతంను పొదుపుఖాతాలో జమచేయడం జరుగుతుందని, ఈ మొత్తాలను వడ్డీతో సహా 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే లబ్దిదారులకు చెల్లించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. దీనివలన ఒక్కొక్క చేనేత కార్మికుల 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే వడ్డీతో సహా సుమారుగా రూ. 60,000 నుండి 1,29,000 వరకు లబ్ధిపొందనున్నారని మంత్రి తెలపారు. గత ప్రభుత్వం నేతన్నలను పట్టించుకోకుండా బకాయిపెట్టి వారి నోట మట్టికొట్టిందని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకం ముగిసే సమయానికి ముందే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా నేతన్నలకు సామాజిక భద్రత కలిగించాలనే ఉద్దేశ్యంతో నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడు కట్టుబడి ఉందని చెప్పడానికి ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే అని మంత్రి పేర్కొన్నారు. చేనేత కార్మికులు పడే కష్టానికి ఎలాంటి నష్టం కలగకుండా వారికి సరైన ప్రతిఫలం అందేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఈ రంగంలో మరింత అభివృద్ధి సాధించి, తద్వారా చేనేత కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే తమ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పూర్తి స్థాయిలో అమలు

- **అందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి**
- **దళిత గిరిజన జీవితాల్లో మార్పు తీసుకొస్తాం**
- **ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి**

హైదరాబాద్, (ప్రజా మంటలు): ఎస్సీ ఎస్టీల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని వంద శాతం పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు- ప్రణాళికల గురించి వివిధ శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చిన స్ఫూర్తిని కొనసాగించే విధంగా అధికారుల పని విధానం ఉండాలని దశ దిశా నిర్దేశం చేశారు. అన్ని శాఖల్లో ఉన్న అధికారులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అర్థం చేసుకొని చట్టం ప్రకారం వారి నిధులను వారికే ఖర్చు పెట్టాలని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సీరియస్ గా అమలు చేయడానికి ఉన్నత అధికారులు సాధ్య సాధ్యాలను దృష్టిలో పెట్టుకొని మేధోమధనం చేసి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని అమలు చేసి దళిత గిరిజన జీవితాల్లో మార్పు తీసుకువస్తేనే ఆ చట్టానికి అర్థం, పరమార్థం ఉంటుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి సబ్ ఎ÷-లాన్ చట్టాన్ని ఎంత సీరియస్ గా అమలు చేయాలో ఉన్నత అధికారులు మనసుపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేసిన తర్వాత అన్ని శాఖల అధికారులకు నిధుల కేటాయింపు, ఖర్చు పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించే విషయంలో అధికారులు విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి కేటాయించాలని తర్వాత కమ్యూనిటీ హాల్స్ అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణాల కోసం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ ఎస్టీల భూములను అభివృద్ధి చేయడానికి ఇందిరా జల ప్రభ పథకం అమలు కోసం అధికారులు యాక్షన్ ఎ÷-లాన్ తయారు చేయాలని సూచించారు. మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు దళిత, గిరిజనుల వ్యవసాయం కోసం కావలసిన నీటి వనరులను సమకూర్చడానికి బోర్లు వేయించాలని, భూగర్భ జలాలు పెరగడానికి చెక్ డ్యాముల నిర్మాణం చేయాలని చెప్పారు. పోడు సాగు చేసుకునే ఆదివాసి రైతులకు ఆదాయం వచ్చే విధంగా , అడవిని కాపాడుకునే విధంగా ఫామ్ ఆయిల్, పండ్ల తోటల పెంపకం, అంతర్గత పంటల సాగుకు డిజైన్ చేయాలని సూచించారు. అడవి ? ఆదాయం రెండు ఉండే విధంగా కొత్త పథకాలను తీసుకురావాలని సూచించారు. స్థానికులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపు, నిధుల ఖర్చు గురించి అధికారులను అడిగి ఆరా తీశారు. గతం మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ చట్టం ప్రకారంగా 24 శాతం నిధులు ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం ఖర్చు పెట్టడానికి అధికారులు కచ్చితంగా దృష్టి సారించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన తర్వాత ప్రతినెల సబ్ ఎ÷-లాన్ చట్టం అమలు, నిధుల వ్యయంపై శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆర్థిక శాఖ నుంచి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానీయా, ఎనర్జీ సెక్రెటరీ రోనాల్డ్ రోస్, సోషల్ వెల్ఫేర్ కమిషనర్ శ్రీదేవి, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి గౌతమ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కవిత బెయిల్‌పై సీఎం రేవంత్ వ్యాఖ్యలు

### - సుప్రీం ఆగ్రహం




నిందితులకు తాము బెయిల్ ఇస్తామా అని ప్రశ్నించింది. 2015 నాటి ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్ బైఆర్ గవాయ్, పీకే మిశ్రా, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయమూర్తులు తప్పుబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తరపున వాదించిన లాయర్లు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టు పట్ల గౌరవంతో ఉండాలని, రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం సరికాదని కోర్ట్ వ్యాఖ్యానించింది. 'ఇలాంటి ప్రవర్తన కలిగిన వ్యక్తి సీఎం పదవిలో ఉన్నారు. కాబట్టి కేసును బదిలీ చేయాలంటూ పిటిషనర్ కోరినట్టు వేరే రాష్ట్రానికి బదిలీ చేయమంటారా?' అంటూ అడ్వకేట్లు ముకుల్ రోహత్గీ, సిద్దార్థ్ లూథ్రాలను న్యాయమూర్తులు ప్రశ్నించారు. మరోసారి ఇలా జరగదని వారు కోర్టుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు బహిరంగంగా ప్రచురితమయ్యాయని, పోలీసులు ఏదైనా చేస్తే వారిని వీధిలో కొడతారేమో అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. ' ఆయన ఏమన్నారో మీరు చదివారా. ఒకసారి చదవండి. ఒక ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే అనుమానాలు కలగజేస్తాయి' అని జస్టిస్ గవాయి అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి ప్రకటనలు చేయాలా?. రాజకీయ నాయకులు, న్యాయవ్యవస్థ మధ్య పరస్పర గౌరవం ఉండాలి. రాజకీయ కారణాలతో మేము ఆదేశాలు జారీ చేశామని ఏ వ్యక్తయినా ఎలా చెప్పగలరు?. మీరు మమ్మల్ని గౌరవించనంత మాత్రాన మేము మీ కేసు విచారణను వేరే చోటికి బదిలీ చేస్తామా. ఇది దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం. నిన్ననే మహారాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శికి (అటవీ, రెవెన్యూ శాఖ) నోటీసులు జారీ చేశాం. ఏదైనా రాజకీయ పార్టీని సంప్రదించిన తర్వాత మా ఆదేశాలను జారీ చేస్తామా?. మనస్సాక్షి, ప్రమాణం చేసిన విధంగా మేము మా విధులను నిర్వహిస్తాం' అని సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఓటుకు నోటు కేసు బదిలీపై విచారణ విషయానికి వస్తే రేవంత్ రెడ్డి సాక్షులను ప్రభావితం చేయగలరని, సాక్ష్యాలను తారుమారు చేయగలరని పిటిషనర్ల తరపు లాయర్లు వాదించారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు సుప్రీంకోర్ట్ తెలిపింది.

## సీఎం సోదరుడు తిరుపతిరెడ్డికి హైడ్రా నోటీసులు

అధికారులు గుర్తించారు. దీంతో నోటీసులు అంటించారు. మరో వైపు దుర్గం చెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. నెలలోపు అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని నోటీసుల్లో హైడ్రా అధికారులు పేర్కొన్నారు.

**నా ఇంటికి అన్ని అనుమతులు ఉన్నాయి**

దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్ నోటీసులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి స్పందించారు. "అమర్ సొసైటీలో ఇంటిని కొనుగోలు చేశా.నాకు ఇల్లు అమ్మిన యజమాని అన్ని అనుమతులతోనే ఇంటిని నిర్మించారు. కొనుగోలు చేసేటప్పుడు బఫర్ జోన్‌లో ఉందని చెప్పలేదు. నా ఇల్లు బఫర్ జోన్‌లో ఉందని ఇప్పుడు నోటీసులు వచ్చాయి. నిబంధనల ప్రకారం లేకుంటే కూల్చేయవచ్చు. సమయం ఇస్తే ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోతా. భారాస నేతలు నన్ను లక్ష్యంగా చేసుకొని అమర్ సొసైటీ వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. నన్ను లక్ష్యంగా చేసుకోకపోతే మిగతా వాళ్లు ఇబ్బంది పడేవాళ్లు కాదు" అని తిరుపతిరెడ్డి అన్నారు.తిరుపతిరెడ్డి ఇంటికి 'హైడ్రా' అధికారులు గురువారం నోటీసులు అంటించారు. మాదాపూర్‌లోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో ఆయన నివాసముంటున్నారు. ఆ ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో నోటీసులు అంటించారు. మరో వైపు దుర్గం చెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. నెలలోపు అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని నోటీసుల్లో హైడ్రా అధికారులు పేర్కొన్నారు.

## అపరకుబేరుడిగా అదానీ

హురూన్ ఇండియా వెలువరించిన జాబితాలో రూ.11.61 లక్షల కోట్ల సంపదతో అదానీ అగ్రస్థానంలో నిలిచారు. గత ఏడాదిలో ఆయన సంపద ఏకంగా 95 శాతం పెరిగినట్లు నివేదిక తెలిపింది. రూ.10.14 లక్షల కోట్లతో అంబానీ రెండో స్థానంలో నిలిచారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ అధినేత శివ్‌నాడార్, ఆయన కుటుంబం రూ.3.14 లక్షల కోట్లతో మూడో స్థానంలో నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ అధినేత సైరస్ పూనావాలా, సన్‌ఫార్మా అధినేత దిలీప్ సంఘ్వీ నాలుగైదు స్థానాలు దక్కించుకున్నారు. కుమార మంగళం బిర్లా, గోపీచంద్ హిందుజా, రాధాకృష్ణ దమానీ, అజీమ్ ప్రేమ్‌జీ, నీరజ్ బజాజ్ టాప్-10 జాబితాలో నిలిచారు.బాలీవుడ్ సూపర్ స్టార్ షారుక్ ఖాన్ (రాష్ట్రజీష్ట్ర ఖీబీనెష్ట్ర ఐష్ట్రజీని) హురూన్ జాబితాలో తొలిసారి చోటు దక్కించుకున్నారు. ఆయన సంపద రూ.7,300 కోట్లుగా నివేదిక పేర్కొంది. షారుక్ సంపద పెరుగుదలలో కోల్‌కతా నైట్ రైడర్స్‌లోని వాటాలు, తన సొంత ప్రొడక్షన్ హౌస్ రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో కీలక భూమిక పోషించాయని నివేదిక తెలిపింది. సినీ ప్రముఖుల విషయంలో జూహీ చావ్లా, హృతిక్ రోషన్, అమితాబ్, కరణ్ జోహార్ టాప్-5లో నిలిచారు. హురూన్ వెలువరించిన బిలియనీర్ జాబితాలో జెప్టో వ్యవస్థాపకుడు 21 ఏళ్ల కైవల్య వోహ్రా చోటు దక్కించుకున్నాడు. అతి పిన్న వయసులోనే ఈ అరుదైన ఘనత సాధించాడు. మరో సహ వ్యవస్థాపకుడు అదిత్ పలిచా (22) ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు.

## లైంగిక వేధింపుల కేసు.. బ్రిజ్ భూషణ్‌కు చుక్కెదురు

ఆయన చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. ఆ కేసు కొట్టివేయడానికి ఉన్న వాదనలతో కూడిన ఒక చిన్న నోట్‌ను సమర్పించాలని సింగ్ లాయర్‌ను ఆదేశించింది. అందుకు గాను కొంత సమయం ఇచ్చింది.మహిళా రెజ్లర్లు తనపై చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా.. బ్రిజ్ భూషణ్ తమను లైంగికంగా వేధిస్తున్నాడని దేశంలోని ప్రముఖ మహిళా రెజ్లర్లు జంతర్ మంతర్ వద్ద గతేడాది ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. మహిళా రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫొగాట్‌లు రోడ్లపై నిరసనలకు దిగారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.దీంతో అతడిపై చర్యలు తీసుకోవాలంటూ మహిళా రెజ్లర్లు డిమాండ్ చేశారు. ఈక్రమంలోనే దేశం తరఫున సాధించిన పతకాలను సైతం గంగలో కలిపేందుకు వారు సిద్ధమయ్యారు. ఆ తర్వాత బ్రిజ్ భూషణ్ (ఃతీతితీ ఃష్ట్రబీబష్ట్రజీని రాష్ట్రజీతీజీని రాతినిణష్ట్ర) డబ్ల్యూఎఫ్ఐకి రాజీనామా చేశారు. రెజ్లర్ల నిరసనల నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయనకు టికెట్ ఇచ్చేందుకు భాజపా నిరాకరించిన సంగతి తెలిసిందే.

# సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో కొత్త డ్రామా

## – రుణమాఫీకి వంద కొర్రీలు పెడుతున్న ప్రభుత్వం

## – మండిపడ్డ బీఆర్ఎస్ కేటీఆర్



హైదరాబాద్ (ప్రజా మంటలు): కేసీఆర్ రైతును రాజును చేస్తే.. మీరు అనుమానిస్తూ వేధిస్తున్నారని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారని, ఇచ్చేది పక్కన బెట్టి వాపస్ దృష్టి సారించారని విమర్శించారు. ఒక్క రుణమాఫీకి వంద కొర్రీలు పెడుతున్నారన్నారు. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో రైతులను అవమానిస్తున్న రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. సెల్ఫీ దిగి నేను రైతునని రైతు నిరూపించుకోవాలా అని ప్రశ్నించారు. ఆడలేక మద్దెలు అద్దు అన్నట్టు రుణమాఫీ చెయ్యలేక రేవంత్ సర్కార్ నయా డ్రామా షురూ చేసిందన్నారు. మొన్న ఖమ్మంలో పింఛన్ వాపస్.. ఇప్పుడు రైతు రుణమాఫీలో వాపస్ ఆప్షన్ అంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు.'మాఫీకానీ రుణమాఫీ.. రైతులను అనుమానిస్తున్న రేవంత్ సర్కార్. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతొ కొత్త డ్రామా.. ఇచ్చేది పక్కన బెట్టి వాపస్‌పై దృష్టి. మొన్న ఖమ్మంలో ముసలవ్వ పింఛన్ వాపస్.. ఇప్పుడు రైతు రుణమాఫీలో వాపస్ ఆప్షన్. కేసీఆర్ రైతు రాజును రాజు చేస్తే.. మీరు అనుమానిస్తూ వేధిస్తున్నారు.ఇప్పటికే మాఫీపై మంత్రులు, ముఖ్యమంత్రి జూటా మాటలు అసత్య ప్రచారాలు. ఒక్క రుణమాఫీకి వంద కొర్రీలు.. సెల్ఫీ దిగి నేను రైతును అని రైతు నిరూపించుకోవాలా?. ఆడలేక మ్దదెలు అద్దు అన్నట్టు రుణమాఫీ చెయ్యలేక రేవంత్ సర్కార్ నయా డ్రామా షురూ. వద్దురా నాయన కాంగ్రెస్ పాలన' అంటూ ట్వీట్ చేశారు.

**సకాలంలో స్కాలర్‌షిప్ చెల్లించండి**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థులంటే.. ఈ కాంగ్రెస్ సర్కారుకు ఎందుకింత చిన్నచూపు..? అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలైనా? బోధనా ఫీజులు, ఉపకార వేతనాల జాడేది..? రూ. 5900 కోట్లకు బకాయిలు చేరుకున్నా? ప్రభుత్వంలో చలనం లేదు.. దరఖాస్తులకే దిక్కులేదన్నారు. స్కాలర్ షిప్పులను పెండింగ్‌లో పెట్టడంతో.. రోజురోజుకూ విద్యార్థుల అవస్థలు పెరుగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. దీంతో విద్యాసంస్థల యాజమాన్యాలకు తిప్పలు తప్పడం లేదన్నారు. మెయింటెనెన్స్ చార్జీలు కూడా రాకపోవడంతో.. వసతిగృహాల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్ల.. పేద విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఇకనైనా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆగాలి.. ప్రభుత్వం వెంటనే బకాయిలన్నీ విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# కోల్‌కతా వైద్యురాలి హత్యాచారలో ఘటనలో వీడని మిస్టరీ

## - పొంతనలేని సమాధానాలు చెబుతున్న ఆస్పత్రివర్గాలు




కోల్‌కతా (ప్రజా మంటలు): కోల్‌కతాలోని ఆర్ జీ కర్ వైద్య కళాశాలలోని జూనియర్ డాక్టర్ మృతి కేసులో మిస్టరీ వీడటం లేదు. సీబీఐ దర్యాప్తు చేస్తున్నా అసలు విషయం బయటకు రావడంలేదు. ఇప్పటికే ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటగా స్వీకరించి విచారణ ప్రారంభించింది. అభయ చనిపోవడానికి ముందు రోజు రాత్రి తన తల్లికి ఫోన్ చేసి మాట్లాడింది. ఆ సమయంలో ఇదే చివరి కాల్ అవుతుందని ఎవరూ ఊహించలేదు. దీంతో ఎప్పటిలాగే తన కుమార్తెతో మాట్లాడి పెట్టేసింది. ఆ తరువాత రోజు అంటే ఆగష్టు9వ తేదీ ఉదయం అరగంట వ్యవధిలో ఆసుపత్రి నుంచి వచ్చిన మూడు ఫోన్ కాల్స్ ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. వారి ఆనందాన్ని చిన్నాభిన్నం చేసింది. ఇంతకీ ఆ మూడు కాల్స్ ఎవరు చేశారు. ఏమి మాట్లాడారనే సమాచారం బయటకు వచ్చింది.ఆర్ జీ కర్ ఆసుపత్రి నుంచి ఆగష్టు9వ తేదీ ఉదయం 10.53 గంటలకు మొదటి కాల్ వచ్చింది. ఒక మహిళ ఆ కాల్‌లో మాట్లాడారు. ఫోన్‌ను అభయ తండ్రి లిఫ్ట్ చేయగా వారి మధ్య జరిగిన సంభాషణలో ఆమె చనిపోయిన విషయాన్ని వెల్లడించారు. తమ బిడ్డ చనిపోయిన తర్వాత ఆమెను చూడటానికి మూడు గంటల పాటు నిరీక్షించేలా చేశారని అభయ తల్లిదండ్రులు చెబుతున్నారు. హైకోర్టులో వేసిన పిటిషన్, సుప్రీంకోర్టులోనూ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా జాప్యం జరిగినట్లు వారు అనుమానిస్తున్నారు. కోల్‌కతా పోలీసులు మాత్రం ఈ వాదనను వ్యతిరేకిస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం అభయ తల్లిదండ్రులు మధ్యాహ్నం ఒంటి గంటకు ఆసుపత్రికి చేరుకున్నారు. వారిని సెమినార్ హాలుకు తీసుకెళ్లారు. అక్కడే పది నిమిషాల తర్వాత మృతదేహన్ని వాళ్లకు చూపించారని కోల్‌కతా పోలీసులు చెబుతున్నారు. కాగా ఈ కేసులో అప్పటి ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్ ఘోష్ నేతృత్వంలోని ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారులు పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని, పోలీసులు అసహజ మరణం కేసును ఎందుకు నమోదు చేయాల్సి వచ్చిందని కోర్టు ప్రశ్నించింది. బాధితురాలి తండ్రి అధికారికంగా ఫిర్యాదు చేయడంతో అర్ధరాత్రి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిసింది. దీంతో ఈకేసులో ఏం జరిగిందనే అనుమానాలు మరింతగా బలపడ్డాయి. ప్రస్తుతం ఈ కేసు విచారణ సీబీఐ నేతృత్వంలో జరుగుతోంది.

# రాహుల్ వస్తే రుణమాఫీపై నిలదీస్తాం

## - గురుకులాల్లో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది

## - మండిపడ్డ హరీశ్‌రావు



హైదరాబాద్ (ప్రజా మంటలు): రుణమాఫీ చేయకుండా ప్రజలను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రుణమాఫీ పూర్తిగా కాలేదని మంత్రులే చెబుతున్నారని, వ్యవసాయశాఖ మంత్రి లెక్క ప్రకారం 22 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని చెప్పారు.రైతులనే కాదు, రాహుల్ గాంధీని కూడా రేవంత్ మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీడియాతో సీఎం చేసేది చిట్‌చాట్ కాదని.. చీట్ చాట్ అని విమర్శించారు. లేనివి ఉన్నట్లు చెప్పి మోసం చేయడం రేవంత్‌కు అలవాటేనని మండిపడ్డారు."రుణమాఫీ విషయంలో రేవంత్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. కొండారెడ్డిపల్లి లేదా సిద్దిపేట వెళ్లి రుణమాఫీపై రైతులను అడుగుదాం. ఆగస్టు 15లోగా రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నది నా సవాల్.. చేశారా? రుణమాఫీ సవాల్ ఏమైందో రైతులే చెబుతారు. రుణమాఫీ సభకు రావాలని సీఎం 3 సార్లు ఆహ్వానించినా రాహుల్ రాలేదు. ఆయన రాష్ట్రానికి వస్తే రుణమాఫీపై నిలదీస్తాం" అని హరీశ్‌రావు అన్నారు.

గురుకులాల్లో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది

కేసీఆర్ హయాంలో వెలుగొందిన గురుకులాలు మీ నిర్లక్ష్యం వల్ల మసకబారుతున్నాయని ఎక్స్ వేదికగా హరీష్ రావు ఫైర్ అయ్యారు. మీ పాలన ఎలా ఉందొ చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గురుకులాలే నిదర్శనమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇకనైనా మొద్దునిద్రను వీడి గురుకులాల్లో విద్య, భోజనం, వసతుల కల్పణపై తక్షణమే చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపక్షాలపై నోరు పారేసుకోవడం మానేసి ఇప్పటికైనా పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.గురుకుల విద్యార్థులు ఎలుకలు కరిచి దవాఖానల పాలవుతుంటే ఏం చేస్తున్నా వంటూ ప్రశ్నించారు. గత 8 నెలల్లో 500 మందికిపైగా గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలైతే, 36 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్నారు. గురుకులాల అధ్వాన్న పరిస్థితికి, విద్యార్థుల మరణాలకు విద్యాశాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డే బాధ్యుడని చెప్పారు. 'మొన్న మెదక్ జిల్లాలోని రామాయంపేట గురుకుల పాఠశాలలో 12మంది విద్యార్థుల మీద ఎలుకల దాడి. నిన్న నల్లగొండ జిల్లాలోని కొండభీమనపల్లి గురుకుల విద్యార్థులు ఎలుకలు కరిచి ఆసుపత్రుల పాలవుతుంటే ఏం చేస్తున్నావ్.?, పాముకాటుకు గురై విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే ఏం చేస్తున్నావ్.? కలుషిత ఆహారం తిని ఆసుపత్రుల పాలవుతుంటే ఏం చేస్తున్నావ్?. గత 8 నెలల కాలంలో 500 మంది పైగా గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలైతే, 36 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. గురుకులాల అధ్వాన్న పరిస్థితికి, విద్యార్థుల మరణాలకు విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న నువ్వే బాధ్యుడివి. మీ పాలన ఎట్లుందో చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గురుకులాలే నిదర్శనం. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన గురుకులాలు మీ నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి. ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం మానేసి ఇప్పటికైనా పాలన మీద దృష్టి పెట్టు. మొద్దునిద్రను వీడి గురుకులాల్లో విద్య, భోజనం, వసతులు కల్పించేందుకు తక్షణం చర్యలు చేపట్టు.' అంటూ ట్వీట్ చేశారు.

# 'స్థానిక' సమరానికి రంగం సిద్ధం

## - ఎన్నికల నిర్వహణకు సంబంధించి కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమీక్ష

## - పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశం

హైదరాబాద్(ప్రజా మంటలు): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ జాబితా, పోలింగ్ బూత్?ల ఏర్పాటుతో పాటు ఇతర అంశాలపై చర్చించారు. రానున్న నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేసేందుకు అందరూ సమాయత్తం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్లను కమిషనర్ ఆదేశించారు. కాగా, మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. మొదట సర్పంచ్, తర్వాత జెడ్పీ, ఎంపీటీసీ ఆ తర్వాత మునిసిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 6వ తేదీన ఎన్నికల షెడ్యూల్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్, 21వ తేదీన ఫైనల్ ఓటర్ లిస్ట్?ను ఎన్నికల సంఘం ప్రకటించనుంది. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 ఓటర్లు.. 650 ఓట్లు దాటితే అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈసీ డిసైడ్ అయ్యింది. లోకల్ బాడీ ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టడంతో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఎన్నికలకు సిద్ధం అవుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు దక్కించుకోవాలని వ్యూహాలు మొదలుపెట్టగా.. బీఆర్ఎస్, బీజేపీ లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి.

**పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా సిద్ధం చేయండి**

పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా తయారీలో జిల్లా అధికార యంత్రాంగం నిమగ్నం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ఆదేశించారు. కలెక్టర్లు, జిల్లా, డివిజన్ పంచాయతీ అధికారులు, ఈఆర్ఓలతో పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్‌నిర్వహించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ పంపించిన అసెంబ్లీ ఓటరు జాబితాల ఆధారంగా పంచాయతీలు, వార్డుల వారీగా సిద్ధం చేయాలని తెలిపారు. సెప్టెంబరు 6 నాటికి ముసాయిదా ఓటర్ల జాబితాలు తయారు చేసి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సూచనలు స్వీకరించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు.ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులన్నీ జాగ్రత్తగా సీఈసీ నిబంధనల మేరకు పూర్తి చేసి సెప్టెంబరు 21న తుది జాబితా ప్రచురించాలని పార్థసారథి ఆదేశించారు. ఓటరు జాబితా సిబ్బంది తర్వాత వార్డుల వారీగా పోలింగ్ సిబ్బంది నియామకం, శిక్షణ తదితర అంశాలుంటాయని వివరించారు. ఎన్నికల అక్రమాలపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు తయారు చేసిన గ్రీవెన్స్ మాడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్సులో పంచాయతీ రాజ్ కార్యదర్శి లోకేశ్ కుమార్, కమిషనర్ అనిత రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాగల ఐదురోజుల్లో భారీ వర్షాలు

## ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసిన వాతావరణ శాఖ



హైదరాబాద్ (ప్రజా మంటలు): తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. తూర్పు మధ్య బంగాళాఖాతం, ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని.. పైకి వెళ్లేకొలది దక్షిణం వైపు వంగి ఉందని వాతావరణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ అల్పపీడనం రెండురోజులు పశ్చిమ, వాయువ్యం దిశగా ప్రయాణిస్తూ దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాలకు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. ఇక శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# పని ప్రదేశంలో లైంగిక వేధింపులు

## ఫిర్యాదుల పరిష్కారానికి షీ-బాక్స్ పోర్టల్



దిల్లీ (ప్రజా మంటలు): మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై జస్టిస్ హేమా కమిటీ రిపోర్ట్ గత కొన్ని రోజులుగా తీవ్ర చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవీ షీ- బాక్స్ పోర్టల్‌ను ప్రారంభించారు. పని ప్రదేశంలో జరిగే లైంగిక వేధింపులకు సంబంధించి ఫిర్యాదులు, వాటి పరిష్కారాలకు షీ- బాక్స్ పోర్టల్ ఉపయోగపడుతోందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా భారత ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన మంత్రిత్వశాఖ వెబ్‌సైట్‌ను ఈ సందర్భంగా ఆమె ప్రారంభించారు. అధికారిక ప్రకటన ప్రకారం.. షీ- బాక్స్ పోర్టల్ దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన అంతర్గత కమిటీ (ఎఅబ), స్థానిక కమిటీలల్లోని (ఒఅబ) ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు అనుసంధానమై ఉంటుంది. పని ప్రదేశంలో లైంగిక వేధింపులకు గురైన బాధితులు షీ-బాక్స్ పోర్టల్‌లో ఫిర్యాదులు చేయవచ్చు. అంతేకాకుండా ఫిర్యాదుకు సంబంధించిన పరిష్కార స్టేటస్‌ను పరిశీలించుకోవచ్చు. పోర్టల్‌కు నియమించే నోడల్ అధికారి ఫిర్యాదుకు సంబంధించిన పరిష్కారాన్ని పర్యవేక్షిస్తుంటారు. ఫిర్యాదు చేసేందుకు వెబ్‌సైట్‌కి వెళ్లాలి. అందులో ఫిర్యాదు నమోదును ఎంచుకుని నమోదు చేయాలి.

# మిలాద్ - ఉన్ నబిపై..

## ప్రభుత్వ విజ్ఞప్తిపై ముస్లిం పెద్దల పెద్ద మనసు

## - సెప్టెంబరు 19న పండుగ వేడుకలకు నిర్ణయం

హైదరాబాద్ (ప్రజా మంటలు): మిలాద్–ఉన్–నబి ప్రదర్శనలను సెప్టెంబరు 19వ తేదీన నిర్వహించుకునేందుకు మిలాద్ కమిటీ ప్రతినిధులు అంగీకరించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని వచ్చే నెల 16న మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించాలని మిలాద్ కమిటీ నిర్ణయించింది. మిలాద్ ఉన్ నబి ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబరు ఏడు నుంచి గణేష్ నవరాత్రోత్సవాలు, 17న గణేష్ నిమజ్జనం ఉన్న విషయం చర్చకు వచ్చింది. దీంతో మిలాద్ ఉన్ నబీ ప్రదర్శనలను వాయిదా వేసుకునే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి, మంత్రులు మిలాద్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ అంశంపై చర్చించే బాధ్యతను మంత్రులు పొన్నం ప్రభాకర, శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ, మిలాద్ కమిటీ సభ్యులకు అప్పగించారు. సమీక్ష అనంతరం వారు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రదర్శన వాయిదా వేయాలని ప్రభుత్వ ప్రతినిధులు కోరగా మిలాద్ కమిటీ సభ్యులు సానుకూలత వ్యక్తం చేశారు. మహ్మద్ ప్రవక్త 1499వ జన్మదినం వచ్చే సెప్టెంబర్ 16న జరుగుతుందని, వచ్చే ఏడాది 1500వ జన్మదినం కనుక ఏడాది పాటు ఉత్సవాల నిర్వహణకు అనుమతించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మిలాద్ ఉన్ నబి ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. నిబంధనల ప్రకారం అనుమతులు ఇస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మసీదుల అలంకరణ, వివిధ జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలకు అనుమతులు ఇవ్వాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఒక జాబితా తయారు చేసి ఇవ్వాలని కమిటీ సభ్యులకు ముఖ్యమంత్రి సూచించారు. వాటిని పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభకు మోపిదేవి, ఈద మస్తాన్ రావు రాజీనామా

## చైర్మన్ దన్‌కడ్‌ను కలిసి రాజీనామాల సమర్పణ

## పార్టీకి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన

## త్వరలోనే టిడిపిలో చేరుతామని వెల్లడి

దిల్లీ (ప్రజా మంటలు): రాజ్యసభ పదవికి, వైసీపీకి మోపిదేవి వెంకట రమణ, బీద మస్తాన్ రావులు రాజీనామా చేశారు. పార్లమెంట్‌లో రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా పత్రాలను ఇరువురూ అందజేశారు. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా పత్రాలను అందజేశారు. అనంతరం వైసీపీకి సైతం రాజీనామా చేశారు. ఇద్దరు ఎంపీల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మోపిదేవి కుడి భుజంలా వ్యవహస్తే.. బీద మస్తాన్ రావుపార్టీలో కీలక వ్యవహరించారు. వైకాపా ప్రాథమిక సభ్యత్వానికి, రాజ్యసభ ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మోపిదేవి వెంకటరమణ ప్రకటించారు. మరో ఎంపీ బీద మస్తాన్‌రావుతో కలిసి రాజీనామా చేయనున్నట్లు తెలిపారు. త్వరలో తాను తెదేపాలో చేరబోతున్నట్లు తెలిపారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం రాజ్యసభ ఛైర్మన్‌ను కలిసి రాజీనామా లేఖలు సమర్పించారు. 'అధికారం నాకు కొత్తేమీ కాదు.. గతంలో ఎన్నో పదవుల్లో పనిచేశాను. గత ఏడాదికాలంగా నా నియోజవర్గంలో జరుగుతున్న పరిణామాలతో ఇబ్బంది పడ్డా. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులతో రాజీనామా చేస్తున్నాను. ఎన్నికల్లో వైకాపాకు వ్యతిరేకంగా ప్రజలు ఘోరాతిఘోరమైన తీర్పు ఇచ్చారు. ఇప్పటికే చాలా మంది నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. మరికొంత మంది రాజీనామా చేశారు. లోపం ఎక్కడ ఉందనే దానిపై వైకాపా అధిష్ఠానం విశ్లేషించుకోవాలి. అనుభవం ఉన్న నేత సీఎం చంద్రబాబు. రాష్ట్రాన్ని ఆయన గాడిలో పెడుతున్నారు. చంద్రబాబు సారథ్యంలో పనిచేయాలని భావిస్తున్నాను. త్వరలో తెదేపాలో చేరబోతున్నా. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నా'అని మోపిదేవి అన్నారు. ఇప్పుడు వీరిద్దరూ పార్టీకి రాజీనామా చేయడంతో కేడర్‌కు ఏం చేయాలో పాలుపోవడం లేదు. నేతలే తమ దారి తాము చూసుకుంటుంటే తమ పరిస్థితేంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఇద్దరూ అటు పదవికి, ఇటు పార్టీకి ఏకకాలంలో రాజీనామా చేశారు. వైసీపీ ద్వారా సంక్రమించిన రాజ్యసభ ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నానని వెల్లడించారు. ఏ సందర్భంలో వైసీపీకి రాజీనామా చేస్తున్నాను ఏమిటనేది వైసీపీ నేతలే ఆలోచించాలన్నారు. తాను తీసుకున్న నిర్ణయం సరైనదో కాదో వైసీపీ వాళ్లే చెబుతారని అన్నారు. చిల్లరగా మాట్లాడే మనస్తత్వం తనది కాదని.. రాజ్యసభ పదవిపై తాను మొదటి నుంచి ఇంట్రెస్ట్ గా లేనన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న చంద్రబాబు నాయకత్వంలో టీడీపీలో చేరుతానని మోపిదేవి వెంకట రమణ ప్రకటించారు. రాజకీయ వ్యవస్థను.. రాష్ట్ర పరిపాలన గాడిలో పెట్టాలని చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. టీడీపీ నేతలు కూడా తనతో చర్చించారని మోపిదేవి వెల్లడించారు. నియోజకవర్గం వెళ్లి కార్యకర్తలతో సమావేశం అవుతానని మోపిదేవి వెంకటరమణ తెలిపారు. రాజీనామా చేసిన తర్వాత తాను ఖాళీగా ఉండాలని అనుకోవడం లేదన్నారు. వైసీపీ అధినేత జగన్ తన వైఖరి మార్చుకోవాలన్నారు. పార్టీ మారుతున్న తనపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. గతంలో తనకు ఎలాంటి ఇబ్బందులు కలగజేసారో అందరికీ తెలుసని మోపిదేవి తెలిపారు. మొత్తానికి మోపిదేవి, బీద మస్తాన్ రావులు ముందుగా చెప్పినట్టుగానే రాజీనామా చేశారు. అయితే వీరి బాటలోనే మరికొందరు నేతలు ఉన్నారని సమాచారం. వారిలో అయోధ్యరామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి, ఆర్.కృష్ణయ్య పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.



## పాస్‌పోర్టులో సాంకేతికి సమస్య

### సెప్టెంబర్ 2వరకు సేవల నిలిపివేత

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజామంటలు): దేశ వ్యాప్తంగా గురువారం నుంచి సెప్టెంబర్ 2 వరకు పాస్‌పోర్టు సేవలకు అంతరాయం ఏర్పడనుంది. నిర్వహణ, సాంకేతిక కారణాలతో పాస్‌పోర్టు సేవలు నిలిచిపోతాయని ఆర్‌పీవో స్నేహజ తెలిపారు. అపాయింట్‌మెంట్లను రీషెడ్యూల్ చేసినట్లు ఆమె వెల్లడించారు. దరఖాస్తుదారులకు నేరుగా సంక్షిప్త సమాచారం పంపామని వెల్లడించారు. సెప్టెంబర్ 2 నుంచి యథావిధిగా సేవలు అందుబాటులోకి వస్తాయని ఆర్‌పీవో పేర్కొన్నారు.

## త్యాగరాయ గానసభలో మరో ఆడిటోరియం

### ప్రారంభించిన మాజీ ఐఎఎస్ అధికారి కెవి రమణ

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజామంటలు): దశాబ్దాల ఘన సాంస్కృతిక, సాహిత్య చరిత్రతో ఎందరో కళాకారులు, సాహిత్యకారుల వైభవానికి కళామతల్లిగా ఆశీర్వదించిన శ్రీ త్యాగరాయ గానసభలో మరో ఆడిటోరియం అందుబాటులోకి వచ్చింది. ఇక్కడ అనేక సంగీత ఉత్సవాలకు, ఉచిత సంగీత, నాట్య తరగతులకు నూతనంగా ఏడో ఆడిటోరియాన్ని ప్రారంభించడం శుభపరిణామమని ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు కేవీ.రమణాచారి అన్నారు. హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో నూతనంగా ఏర్పాటైన సంగీత నాట్య కళా వేదికను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రముఖ రచయిత, ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధికారిక మాసపత్రిక 'ఆరాధన' పూర్వ సంపాదకులు పురాణపండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంగీత, నాట్య రంగాలలో కొత్త తరాల శిక్షణకోసం శ్రమించి, పరిశ్రమించి మరీ త్యాగరాయ గానసభ అధ్యక్షులు జనార్ధన మూర్తి ఇంత వైభవాన్ని మిత్రుల సహకారంతో నిర్మించడం ఏడు కొండలవాడి దయేనని అభినందించారు.కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, త్యాగరాయ గానసభ అధ్యక్షులు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు శంకరనారాయణ, త్యాగరాయగాన సభ కమిటీ సభ్యులు చక్రపాణి ప్రసాద్, పద్మజ నీలిమ, గీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలు, సమావేశాలకు సహజంగా దూరంగా వుండే పురాణపండ శ్రీనివాస్ ఈ చక్కని కార్యక్రమానికి హాజరవ్వడంతో పలువురు సాహితీ, సాంస్కృతిక రంగాల ప్రముఖులు ఆప్యాయంగా పలకరించడం విశేషం.

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్

## పోరాట చిహ్నం నీవు

నీ ఒంట్లో పెరిగిన 100 గ్రాముల బరువు..
మా 140 కోట్లకు పైగా గుండెల్లో మోయలేని బరువు...
పట్టు కుచ్చిళ్ళ వనితావని నేల మీద...
కుస్తీ పట్టు కురుక్షేత్ర పోరు లోన...
విచ్చుకున్న వినేశ్ పోగాట్..
నాచ్చుకున్న మా ఆశల ఆరాట్..
లైంగిక దాడుల నిరసనవు నీవు..
భారత నాడుల భరోసా నీవు..
ప్రాణాలు ఫణంగా పెట్టిన తెగువవు నీవు ..
ఫైనల్ చేరిన తొలి మగువవు నీవు..
సాటి రెజ్లర్ కొరకు విభాగం మారిన
పరివర్తనం నీవు..
పోటీ లేని ప్రత్యర్థికి ఓటమి నేర్పిన
గెలుపు పాఠం నీవు..
మరువలేని మల్ల యోధురాలువి..
మరుపురాని మరో ఝాన్సీ రాణివి..
'ఒలంపిక్' పతకం-
చరిత్రలో ఒక పేజీ నీకు..
ఓటమి చెందిన నీ కథ-చెరగని చరిత్ర మాకు..

- లాసా
స్వామి-ఎస్సై, సీఐడీ,

# కుక్కకాటు- రేబీస్ -జాగ్రత్తలు..

మన దేశంలో మరీ ముఖ్యంగా, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వీధి కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దురదృష్టవశాత్తు ఈ దాడులకు బలవుతున్నది ఎక్కువగా, పేదవర్గాల ప్రజలే. ఇక పల్లెల్లో పరిస్థితి మరీ దారుణం. నాటు వైద్యంతో ఏవో కట్లుకట్టి గాయాలకు చికిత్స చేస్తుంటారు. ఇది యెంత ప్రమాదకరమో వారికి తెలియదు..

ఒకవేళ కరిచిన కుక్క రేబీస్ సోకిన కుక్కయితే, నాటు చికిత్సతో నూటికి నూరు పాళ్ళు మరణం సంభవించే అవకాశముంది. రేబీస్ అనేది ఒక భయంకర వ్యాధి. అది కుక్కలవల్ల, పిల్లులవల్ల యెక్కువగా సోకుతుంది. సరయిన అవగాహన లేక చికిత్స తీసికోకపోవడం కారణంగా మన దేశం లో రేబీస్ మరణాలు యెక్కువగా నమోదవుతున్నాయి. గతంలో ప్రపంచ ఆరోగ్యసంస్థ సహకారంతో 2003 లోనే నిర్వహించిన సర్వే ప్రకారం మన దేశంలో ప్రతియేటా 20000 రేబీస్ ,మరణాలు నమోదయ్యాయి. ఆ సంఖ్య యిప్పటికి యెన్నో రెట్లు పెరిగి వుంటుంది. అదే సర్వేలో కుక్క కాట్లు లక్షల్లో నమోదయ్యాయి..

ఇక రేబీస్ సోకిన ఎక్కువ మంది వ్యక్తుల లక్షణాల్లో ముఖ్యంగా గమనించదగ్గవి, నీరంటే భయం((ఎఎతీశీజూష్ట్రశీఏఱు). గాలి అంటే భయం (ూవతీశీజూష్ట్రశీఏఱు), వెలుతురు అం,టే భయం (జూష్ట్రశీశీజూష్ట్రశీఏఱు). వీటితోపాటు వీళ్ళలో తలనొప్పి, జ్వర లాంటివి కూడా కనబడతాయి.చివరకు (ఝతీఎఱఎ ఖతీతీవర్ హృదయ స్తంభన వల్ల మరణిస్తారు.

అయితే అదృష్టవశాతూ కుక్కకరచిన వెంటనే గాయాల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకొని , యేమాత్రం ఆలస్యం చేయకుండా వైద్యుల సంప్రదించి చికిత్స తీసికొంటే రేబీస్ మరణం నుండి తప్పకుండా తప్పించుకోవఛు. చికిత్స యేమాత్రం ఆలస్యం చేసినా ప్రాణాలకే ప్రమాదం.

జాగ్రత్తలు

కుక్క కరచిన వెంటనే అది మంచి కుక్కనా లేదా రేబీస్ సోకిన కుక్కనా అని అలోచిస్తూ కూర్చోకుండా యీ కింది సూచనలు పాటించాలి.

1, ధారగా పడుతున్న నీటి ప్రవాహం కింద గాయాలన్నింటిని పదిహేను నిమిషాలు కడగాలి



2. అందుబాటులో వున్న సబ్బుతో గాయాలని శుభ్ర పరచాలి

2. తరువాత డెటాల్ , సావలోన్ లాంటి ఆంటి సెప్టిక్ లని గాయాలకు సున్నితంగా పూయాలి .

3. తప్పని పరిస్థితుల్లో లోతైన గాయాలకు స్టెరిలైజ్డ్ చేయబడిన (శుభ్రమైన) గుడ్డతొ కట్టు కట్టాలి. అయితే ఈ కట్టు మాత్రం అతి గట్టిగా కట్టకూడదు. ఇక చిన్న చిన్న గాయాలకు కట్లు అవసరం లేదని కొందరు వైద్యులు భావిస్తారు.

4. ఈ జాగ్రత్తల తరువాత వెంటనే వైద్యుల సంప్రదించి చికిత్స తీసికోవాలి.. ఒక్కరోజు ఆలస్యం కూడా మంచిది కాదు

చేయకూడనివి

1. సాధారణంగా పల్లెల్లో పసుపు ,వేపాకు, నిమ్మరసం కాఫీపొడి లాంటివి రుద్దడం చేస్తారు అంతేగాక మరికొందరు నాణేల్ని కడతారు. ఈ నాటు వైద్యం ఎంతో ప్రమాదకరం.

అందువల్ల కుక్క కరచిన వెంటనే జాగ్రత్తలు తీసికొంటూ యేమాత్రం ఆలస్యం చేయకుండా వైద్యుల సంప్రదించి సంపూర్ణ చికిత్స తీసికోవాలి. అదృష్టవశాత్తు ఆధునిక వైద్యంతో రేబీస్ సోకిన వ్యక్తి సురక్షితంగా మరణంనుండి తప్పించుకోగలుగుతున్నాడు.

ఇక చికిత్స తీసికొంటూనే కరచిన కుక్కను గమనిస్తూ దాని లక్షణాల్ని వైద్యులకు తెలియజేయాలి.

కరచిన కుక్కలో లక్షణాలు.

కరచిన కుక్క రేబీస్ సోకిన కుక్కయితే సాధారణంగా యీ కింది లక్షణాలు కనబడతాయి.

1. కుక్క సాధారణ ప్రవర్తన లో మార్పు వచ్చి అతిగా ప్రవర్తిసుంది.లేదా డిప్రెషన్ లోకి వెళ్ళిపోతుంది
2. ఒక్కొక్కసారి మత్తుతో ఒక మూలన పడుకొంటుంది.
3. కుక్కనోటినుండి విపరీతమైన చొంగ కారుతుంది
4. కుక్క అరుపులో మార్పు కనబడుతుంది.
5. పిచ్చిగా పరిగెడుతూ కనబడ్డవారినల్లా కరుస్తుంది
6. పరిగెడుతూ పరిగెడుతూ కనబడ్డ రాయిని, కట్టెను, కాగితాల్లాంటివాటినన్నింటినీ కొరుకుతుంది
7. చివరగా కుక్క చనిపోతుంది.

కనీసం పది పన్నెండు రోజులవరకైనా కుక్క లక్షణాలని గమనించి ఎప్పటికప్పుడు వైద్యునికి తెలియజేయాలి దీనివల్ల వైద్యుడు చికిత్స విషయలో సరయిన నిర్ణయం తీసికొనే అవకాశముంటుంది.

ప్రభుత్వ బాధ్యత

రేబీస్ మరణాలు యెక్కువగా పల్లె ప్రాంతాల్లో సంభవిస్తున్నాయి. దీనికి కారణం పల్లె ప్రజల్లో అవగాహనాలోపం. అందువల్ల రేబీస్ గురించి పల్లెల్లో అవగాహన కార్యక్రమాలు పెద్ద యెత్తున చేపట్టాలి.

ఇక ప్రాథమిక ఆరొగ్య కేంద్రాల్లో రేబీస్ వ్యాక్సిన్లని అందుబాటులో వుంచాలి. ఈ జాగ్రత్తలు పాటిస్తే రేబీస్ మీద మనం సంపూర్ణ విజయం సాధించవచ్చు.

**బసవరాజు నరేందర్ రావు**
**99085 16549**

**గమనిక : ఈ ప్రజల అవగాహన, అందులో ముఖ్యంగా పల్లెప్రజల అవగాహన నిమిత్తం మాత్రమే. ప్రపంచ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రేబీస్ వ్యాధి నిపుణుడు ప్రో.**

## సాగర్‌కు కొనసాగుతున్న వరద

### 18 గేట్లు ఎత్తి నీటి విడుదల



నాగార్జున సాగర్,ఆగస్ట్29 (ప్రజామంటలు): నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు మరోసారి జల ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో అధికారులు 18 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బుధవారం రాత్రికి సాగర్ వద్ద ఇన్ ఎ÷-లో, అవుట్ ఎ÷-లో 1,94,758 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులుగానే ఉంది. జలాశయ పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్ట్ వద్ద విద్యుత్ కాంతులతో జల ప్రవాహం కనువిందు చేస్తోంది. మరోవైపు, శ్రీశైలం జలాశయంలోనూ వరద కొనసాగుతోంది. అధికారులు 6 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో 3,11,953 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 1,81,008 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి మట్టం 885 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి నిల్వ 215.8070 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్ట్ వద్ద జలకళతో కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి అనంతరం 68,807 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

# అణు భౌతిక శాస్త్ర పితామహుడు రూథర్‌ఫోర్డ్

### ఆగస్టు 30...ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్ జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్ (ఆగస్టు 30 1871 %-% అక్టోబరు 19 1937) న్యూజీలాండ్ కు చెందిన ఒక రసాయనిజ్ఞుడు, ఇతనికి అణు భౌతిక శాస్త్ర పితామహుడు అనే బిరుదు గలదు. రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి (1908) పొందాడు. అణువులలో శక్తితో కూడిన కేంద్రకం వుంటుందని కనిపెట్టాడు.


పరమాణువులో ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్ అనే మూడు ముఖ్యమైన మూలకణాలున్నాయి. ఈ కణాలు పరమాణువులో ఏ విధంగా అమరి ఉన్నాయో తెలియజెప్పేదే పరమాణు నిర్మాణం. దీనికి సంబంధించి శాస్త్రవేత్తలు ఎన్నో నమూనాలను ప్రవేశపెట్టారు. అందులో రూథర్ ఫర్డ్ నమూనా ఒకటి. తను చేసిన ఖ- కణ పరిక్షేపణ ప్రయోగ పరిశీలనల ఆధారంగా ఈ నమూనాని ప్రతిపాదించాడు.

అణువు యొక్క రూథర్‌ఫోర్డ్ నమూనా (లేదాగ్రహ మండల నమూనా, ఇదే సిద్దాంతం ఆ తరువాత బోర్ నమూనా లేదా కక్ష్యా నమూనాగా ఏర్పడడానికి దోహదపడింది) ను ప్రతిపాదించాడు. ఇతడు రూథర్‌ఫోర్డ్ ఖ-కణ పరిక్షేపణ ప్రయోగాన్ని బంగారు రేకు గుండా ఖ-కణ పరిక్షేపణ ప్రయోగంచేసి కెంద్రకం యొక్క ఉనికిని కనిపెట్టాడు. ఇతడికి 1908లో రసాయనిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.

న్యూజిలాండ్ లోని నెల్సన్ లో 1871 ఆగస్టు 30న జన్మించిన రూథర్‌ఫర్డ్ కు చిన్నతనంలోనే సైన్స్ పట్ల అభిరుచి కలిగింది. పదేళ్లకే ఎలిమెంటరీ ఫిజిక్స్ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివేశాడు. న్యూజిలాండ్ విశ్వ విద్యాలయంలో స్కాలర్‌షిప్‌తో చేరిన అతడు బీఏ, ఎమ్ఏ, బీఎస్సీ డిగ్రీలు సాధించాడు. ఇంగ్లండ్ లోని కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయంలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేస్తూనే అత్యంత వేగంగా ప్రయాణించే విద్యుదయస్కాంత తరంగాలను కనిపెట్టి ప్రపంచ రికార్డు సాధించాడు.

ఇరవై ఏడేళ్ల వయసులోనే కెనడాలోని మెగిల్ విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరి పరిశోధనల్లో నిమగ్న మయ్యాడు. అక్కడే యురేనియం, థోరియంలాంటి రేడియోధార్మిక పదార్థాలు వెలువరించే ఆల్ఫా, బీటా వికిరణాలను ఆవిష్కరించాడు. రేడియో ధార్మిక విఘటనం (%=ఖుఎఱశీ ఖ్ఱఅజవ ఎవఖుఎ%) నియమాలను ప్రతిపాదించాడు. ఒక రేడియో ధార్మిక పదార్థంలో ఉండే సగం పరమాణువులు విఘటనం చెందడానికి పట్టే 'అర్థ జీవిత కాలం' ను నిర్వచించాడు. ఈ సూత్రం ప్రకారం రేడియో డేటింగ్ పద్ధతి ద్వారక్వ భూమి వయస్సును కూడా కనుగొనవచ్చని చెప్పాడు. అలాగే కృత్రిమ మూలకాల పరివర్తన ద్వారా నైట్రోజన్‌ను, ఆక్సిజన్‌గా మార్చవచ్చని తెలిపాడు. ఈ పరిశోధనలకు 1908లో నోబెల్ బహుమతి అందుకున్నాడు.

కెనడా నుంచి ఇంగ్లండ్ తిరిగి వచ్చిన తర్వాత పలుచటి బంగారు రేకుపై ధనావేశమున్న ఆల్ఫాకిరణాలను ప్రసరింప చేసినప్పుడు 20000 కణాలలో ఒకటి వెనక్కి తిరిగి రావడాన్ని గమనించాడు. అందుకు కారణం పరమాణువులో ధనావేశమున్న కేంద్రకం ఉండటం కారణంగా కేంద్రకంలో ఉండే ప్రోటాన్లు వాటిని వికర్షించడమేనని కనుగొన్నాడు. సూర్యుడి చుట్టూ గ్రహాలు తిరుగుతున్నట్టే, పరమాణువుల్లోని కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్లు తిరుగుతూ ఉంటాయని ప్రతిపాదించాడు. ఇదే రూథర్‌ఫర్డ్ పరమాణు నమూనాగా పేరొందింది. దీనినే గ్రహమండల నమూనా అంటారు. ఆ తర్వాత కేంద్రకంలో ప్రోటాన్లతో పాటు న్యూట్రాన్లు



ఉంటాయని ఊహించాడు. రసాయన చర్యలతో ఒక మూలకాన్ని వేరొక మూలకంగా మార్చలేం.

కానీ కేంద్రక చర్యలతో ఒక మూలకాన్ని మరొక మూలకంగా మార్చవచ్చు. స్థిరమైన మూలక కేంద్రకాలను ఖ - కణం లేదా ప్రోటాన్‌తో తాడించడం వల్ల వాటిని వేరొక మూలకాలుగా మార్చొచ్చు. ఈ ప్రక్రియను కృత్రిమ పరివర్తనం అంటారు. రూథర్‌ఫర్డ్ మొదటిసారిగా నత్రజనిని ఆక్సిజన్‌గా మార్చాడు. ఆ విధంగా ఏర్పడిన మూలకాలు కొన్ని రేడియో ధార్మికతను ప్రదర్శిస్తాయి. వాటిని రేడియో ఐసోటోపులు అంటారు. వాటిని మనం వైద్యరంగంలో, వ్యవసాయ రంగంలో, పరిశ్రమల్లో ఉపయోగిస్తున్నాం .ఆయన శిష్యుల్లో చాలా మంది నోబెల్ బహుమతులు సాధించడం విశేషం. అనేక అవార్డులు సాధించిన ఆయన గౌరవార్థం 104 అణుసంఖ్య ఉన్న మూలకానికి రూథర్ ఫోర్డియం అని పేరు పెట్టారు.

# మైనార్టీ సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**జనగామ ఆగష్టు 29 (ప్రజామంటలు) :** తెలంగాణ ప్రభుత్వం మైనార్టీలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ రియాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యా సామాజిక, ఆర్థిక స్థితిగతులను మార్చి వేస్తుందన్నారు.సమాజంలో విద్యకు ఉన్న ప్రాముఖ్యతను వివరించి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ బాబు, కోఆర్డినేటర్ వీరస్వామి అధ్యాపకులు జహంగీర్ చారి, లింగయ్య, శివప్రసాద్, సుమంత్, వార్డెన్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



**జనగామ ఆగస్ట్ 29 (ప్రజామంటలు):** తెలంగాణలో 33 జిల్లాల్లో ఉన్న నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘున్న సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల మాజీ ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్యలు అన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... అర్హులైన నిరుద్యోగ కళాకారులకు పెన్షన్స్ దానితో పాటు ఆర్థికపరమైన సబ్సిడీ లోన్స్ ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రిని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు అనుబోజు వెంకన్న, దరువు అంజన్న, నకిరేకంటి కిరణ్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు. జై కాంగ్రెస్ జై జై కళాకారుడు ఆనుదీప్, డప్పు నరేష్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్ పర్సన్,అదనపు కలెక్టర్




**జగిత్యాల ఆగస్ట్ 29( ప్రజామంటలు) :** ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణ మినీ స్టేడియం లో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి,క్రీడలను ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, జిల్లా అధికారులు డా. నరేష్, సాయిబాబా, కమిషనర్ సమ్మయ్య, జిల్లా క్రీడల శాఖ అధికారి డా. రవి, టిఎన్ జిఓ నాయకులు భోగ శశిధర్, రాజేందర్, నాగెందర్ రెడ్డి, రవి బాబు, నాయకులు రామ్మోహన్ రావు, కొలగాని సత్యం, సుధాకర్, గిరి, శరత్ రావు, గట్టు రాజు, చారి, ఏనుగుల రాజు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వచ్చే ఒలంపిక్స్ లక్ష్యం గా రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తాం అని ముఖ్యమంత్రి అన్నారని గుర్తు చేశారు. స్పోర్ట్స్ హబ్ గా గచ్చిబౌలి ని తీర్చిదిద్దుతాము అని ముఖ్యమంత్రి అన్నారు. క్రీడలతో పాటు, విద్య విషయంలో తెలంగాణ రాష్ట్రం లో ప్రత్యేక శ్రద్ధ. రాష్ట్ర, కేంద్రం నిధులతో క్రీడల అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి క్రీడల పట్ల మంచి సానుకూల దృక్పథం కలిగి ఉన్నారన్నారు. గతంలో వివేకానంద మైదానం అభివృద్ధికి నిదులు మంజూరు చేశాను అన్నారు.

# మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన కరపత్ర ఆవిష్కరణ

## హాజరు కానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్



**జమ్మికుంట ఆగస్ట్ 29 (ప్రజామంటలు):** స్థానిక దుబ్బ మల్లన్న దేవస్థానం పరిధిలో రేపు వచ్చే ఆదివారం 01/09/2024 రోజున మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం మరియు వనభోజన కార్యక్రమం నిర్వహించబడును అని అట్టి కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణ ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీమంత్రి గంగుల కమలాకర్ అనేకమంది ఈ కార్యక్రమానికి వస్తున్న సందర్భంలో దుబ్బ మల్లన్నస్వామి దేవస్థానం ఆవరణ పరిశీలించి నిర్వహణ కోసం మున్నూరు కాపు సంఘం నాయకులు స్థలాన్ని పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ.... మన మున్నూరు కాపుల ఆరాధ్య దైవమైన మల్లన్న దేవుని దగ్గర పెద్దపట్నం నిర్వహిస్తూ మున్నూరు కాపుల ఆటపాటలతో వివిధ సంస్కృత నిర్వహిస్తున్నామని అట్టి కార్యక్రమానికి అన్ని గ్రామాల మున్నూరు కాపుల ప్రజలు పాల్గొనాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి మల్లయ్య, పొన్నగంటి సంపత్, ఆకుల రాజయ్య, తోట లక్ష్మణ్, ఆకుల రాజేందర్, పురం శెట్టి చేరాలు, పుప్పాల రఘు, పొన్నగంటి రాము మున్సిపల్ కౌన్సిలర్, పుప్పాల రాజారం, ఏబూసి శ్రీనివాస్, పొన్నగంటి రవి పిజిఆర్, పొన్నగంటి విష్ణు, పొన్నగంటి ప్రభాకర్, ఆడవాళ్ళ శ్రీధర్, దాట్ల వీరస్వామి, దాట్ల శ్రీనివాస్, కాసర్ల అనిల్, గాండ్ల శ్రీనివాస్, ముష్కు మల్ల తిరుపతి, ఉడుగుల మహేందర్, మేడిపల్లి ఓదెలు, గాజ హరి గోపాల్ మరియు అనేక మంది కుల నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

## మల్యాల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## మల్యాల పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు బేష్



**మల్యాల ఆగస్టు 29 (ప్రజామంటలు):** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం వార్షిక తనిఖీ లో భాగంగా మల్యాల పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఇక్కడికి వచ్చానని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. రికార్డుల ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చంధర్, డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మల్యాల సి.ఐ. రవి, ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన బాధ్యత అధికారులదే

## ప్రభుత్వ భూమిని గజం ఆక్రమించుకున్న ఉద్యమం తప్పదు

## జమ్మికుంట మాజీ జడ్పీటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్



**జమ్మికుంట ఆగస్ట్ 29 (ప్రజామంటలు):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 629, 467, 286 లో గల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల దే అని మాజీ జెడ్పీటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. గురువారం జమ్మికుంట తహసిల్దార్ కు ప్రభుత్వ భూములు రక్షించాలంటూ వినతి పత్రం సమర్పించిన మాజీ జెడ్పీటిసి శ్యామ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో అధికారుల అండదండలతో నాయకుల సహకారంతో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యాయని ఆయన అన్నారు. అధికారులు సైతం కబ్జా దారు లకు అండగా నిలుస్తున్నారని ఒకప్పుడు ప్రభుత్వ భూమి ఇప్పుడు ప్రైవేటు భూమి గా ఎలా మారుతుందని ఆయన ప్రశ్నించారు. ఒకప్పటి పెసర బండ ప్రభుత్వ భూమిని జమ్మికుంటలో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరికి తెలుసని అలాంటి భూమి నేడు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో కబ్జా అయిందని దానికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆయన మండిపడ్డారు. ఒక జిల్లా జడ్జి స్థాయి అధికారి అప్పుడు సర్వే చేసి ఆ స్థలం ప్రభుత్వానిది అని తేల్చి చెప్పినారు. నేడు సర్వే చేసిన డివిజన్ అధికారి ఆ స్థలం పట్టాదారి కే చెందుతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఈ విషయంపై అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని గతంలో ఇచ్చిన అధికారి ది తప్ప లేక ఇప్పుడు సర్వే చేసిన అధికారుల తప్ప త్వరలోనే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతానని ఆయన తెలిపారు. ఒకే శాఖలో పనిచేసే ఇద్దరు అధికారులు రెండు రకాలుగా సర్వే రిపోర్ట్ లు ఇవ్వడం వెనుక పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారాయని స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. ప్రభుత్వ భూమిని కాపాడే విషయంలో వెనక్కి తగ్గేది లేదని గజం భూమి కూడా కబ్జాదారుల కు చెందకుండా ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. 629లో కోట్లాది రూపాయల విలువైన భూమి అన్యాక్రాంతం అవుతున్న అధికారులు స్పందించడం లేదని ఆయన మండిపడ్డారు. భూ కబ్జా దారుల కు అధికారులు వత్తాసు పలకడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అమరేందర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే సిసిసి జనగామ యూట్యూబ్ చానెల్ లో

## "తనదాక వస్తే"షాట్ ఫిలిం విడుదల




**జనగామ ఆగస్ట్ 29 (ప్రజామంటలు):** కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి యూట్యూబ్ ఛానల్) జనగామలో తనదాక వస్తే షాట్ ఫిలిం ఈనెల 30 న విడుదలకానున్నంది.ఈ సందర్భంగా గురువారం జనగామలో షాట్ ఫిలిం తమ్మినెల్ విడుదల చేశారు. ప్రస్తుతం సమాజంలో నిరాదరణ గురౌతున్న వృద్దులు కుటుంబాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను కథావస్తువుగా తీసుకుని రూపొందించినదే ఈ షాట్ ఫిలిం. రచన దర్శకత్వం లగిశెట్టి ప్రభాకర్, డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, నిర్మాత జి. కృష్ణ, నటినటులు యూట్యూబ్ నటినటులు లత, జి.కృష్ణ, అయిలా సోమ నర్సింహచారి, కొట్టె శ్రీలత, లగిశెట్టి ప్రభాకర్, చిలుమోజు దక్షణమూర్తి సంగోజు సాయికుమార్, వంగ పద్మ, దామెర పద్మ, బండ్ల గీత తదితరులు నటించారు. ఈ సందర్భంగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, గొంగిరెడ్డి విజయ చెన్నారెడ్డి (పెంబర్తి) అంబాల ఆంజనేయులు గౌడ్ (మాజీ సర్పంచ్,పెంబర్తి) ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ షాట్ ఫిలిం ను అందరు వీక్షించాలని, లైక్, కామెంట్, షేర్ చేయాలని సబ్స్క్రయిబ్ చేసుకోవాలని కార్యనిర్వాహకులు జి. కృష్ణ కోరారు.

# గిద్దె గళం ఆధ్వర్యంలో గద్దర్ పురస్కార అవార్డ్స్ కు ఆహ్వానం



**జమ్మికుంట ఆగస్ట్ 29 (ప్రజామంటలు) :** ప్రజా యుద్ధనౌక కామ్రేడ్ విట్టల్ రావు ( గద్దర్ ) ప్రథమ వర్థంతిని పురస్కరించుకొని ఆగస్టు 30 నాడు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలో ప్రజా గాయకుడు గిద్దె రామ నరసయ్య ఆధ్వర్యంలో గిద్దె గళం గద్దర్ అవార్డ్స్ పేరుతో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రాష్ట్రంలో ఉన్నటువంటి కవులు కళాకారులు మేధావులకు గద్దర్ పురస్కార అవార్డులను ప్రధానం చేసి ఘనంగా సన్మానించడం జరుగుతుంది. ఈ సందర్భంగా రామంచ భారత్ మాట్లాడుతూ.... ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో సినిమా ఇండస్ట్రీలో ఇచ్చినటువంటి నంది అవార్డ్స్ కు బదులుగా గద్దర్ పురస్కార అవార్డును ఇస్తామని సంచలన ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సినీ పరిశ్రమలో గద్దర్ పురస్కార అవార్డును వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసినారు.మ్ ఈ అవార్డు మహోత్సవానికి తెలంగాణ నలుమూలల నుండి కవులు కళాకారులు రచయితలు మేధావులు ప్రజా సంఘాల ఉద్యమ నాయకులకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి మార పెల్లి మొగిలయ్య,తెలంగాణ హమాలీ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ సామ్రాజ్యం, ప్రముఖ చిత్రకారుడు డప్పు వరల్డ్ గిన్నిస్ రికార్డు అవార్డు గ్రహీత అంబాల ప్రభు, మహిపాల్ యాదవ్ ప్రముఖ గాయకులు రొంటాల మొగిలి, ప్రముఖ డప్పు వాయిద్య కరుడు జీడి సుధాకర్, శీను గారు రేపు మోహన్ , ఈదునూరు లక్ష్మణ్, డాక్టర్ తిరుపతి, పోతారపు అశోక్, అంబాల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేసి గొప్ప విజయాలను అందుకోవాలి


**ఎందరో కళాకారులు, కవులు, రచయితలు, ప్రఖ్యాతిగాంచిన మహోన్నత వ్యక్తులకు జన్మనిచ్చిన ఈ నేలపై అడుగుపెట్టడం అదృష్టం**

**చేనేత ఉత్పత్తి కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదు**

**అది ఒక వ్యక్తి తన పరిపూర్ణ సామర్థ్యాన్ని చేరుకోవడానికి చేసిన పోరాటాన్ని ప్రతిబింబించే చరిత్ర**

**జనగామ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విస్తృతస్థాయి పర్యటన**



**జనగామ ఆగస్ట్ 29 (ప్రజామంటలు):** చేనేత ఉత్పత్తి కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదని, అది ఒక వ్యక్తి తన పరిపూర్ణ సామర్థ్యాన్ని చేరుకోవడానికి చేసిన పోరాటాన్ని ప్రతిబింబించే చరిత్ర అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. జనగామ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లు శాలువాలు కప్పి, పూల మొక్కలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను సందర్శించి, పర్యవేక్షించారు. సభ్యురాలు కడియం కావ్య, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఘనపూర్ (స్టేషన్) కడియం శ్రీహరి, జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, మునిసిపల్ ఛైర్ పర్సన్ పోకల జమునలతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జాతీయ గీతాన్ని ఆలపించి, జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాకు చెందిన ప్రముఖ కవులు, కళాకారులు, జాతీయ, రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశమయ్యారు. అనంతరం జిల్లా అభివృద్ధి, వివిధ శాఖల సంక్షేమంపై గవర్నర్ కు జిల్లా కలెక్టర్ వివరిస్తూ.. తెలంగాణ ఏర్పడ్డాక ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 2016లో జనగామ జిల్లా ఏర్పడిందన్నారు. జిల్లాలో 12 మండలాలు ఉండగా, 281 గ్రామ పంచాయతీలు ఉన్నాయన్నారు. 2011 సెన్సస్ ప్రకారం జిల్లాలో మొత్తం 5,34,991 మంది జనాభా కలిగి ఉందన్నారు. పాలకుర్తి సోమలింగేశ్వర స్వామి ఆలయం, చిల్పూర్ లోని బుగులు వేంకటేశ్వర స్వామి దేవాలయం, వల్మిడి రామాలయం, జాఫర్ గఢ్ నరసింహ స్వామి ఆలయం, బమ్మెర పోతన, ఇలా ఎన్నో చారిత్రక కట్టడాలకు జిల్లా నిలయంగా మారిందన్నారు. అలాగే పెంబర్తి హస్తకళలు జిల్లాకే తలమానికమని, పెంబర్తి గ్రామం 2023లో ఉత్తమ టూరిజం గ్రామంగా యునెస్కో గుర్తింపు పొందిందని తెలిపారు. అదే విధంగా ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ, ఫిషరీస్, ఉద్యాన వన శాఖ, వెటర్నరీ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని మహిళా శక్తి పథకం, స్వయం సహాయక సంఘాలకు చెందిన పలు అంశాలపై గవర్నర్ సూచనలు చేస్తూ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. అనంతరం ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు (పేరిణి, భరతనాట్యం, కూచిపూడి) నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ.... ఈ సందర్భాన్ని జీవితకాలం జ్ఞాపకముంచుకుంటానని, ఎందరో కళాకారులు, కవులు, రచయితలు, ప్రఖ్యాతిగాంచిన మహోన్నత వ్యక్తులకు జన్మనిచ్చిన ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు. సమాజ పరివర్తన రూపకర్తలు, విధి విధాన రూపకర్తలు, ఒకే వేదికపై ఇరువైపులా ఆసీనులై ఉండటం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. సమాజంలోని ఈ రెండు వర్గాలు భుజం భుజం కలిపి పనిచేసినప్పుడే గొప్ప మార్పుని మనం చూడగలమని తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ను అభినందిస్తూ, ఇటువంటి వసతుల కల్పన ద్వారా ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతుందని, అదే సమయంలో హబ్ లో పాథాలజిస్ట్ లను నియమించి, నివేదికలను ధృవీకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పచ్చదనాన్ని పెంపొందించడానికి చెట్ల పెంపకం పట్ల తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. చేనేత కార్మికులు ప్రదర్శించిన చీరెలపై ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తూ, చేనేత ఉత్పత్తి కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదని, అది ఒక వ్యక్తి తన పరిపూర్ణ సామర్థ్యాన్ని చేరుకోవడానికి చేసిన పోరాటాన్ని ప్రతిబింబించే చరిత్ర అని పేర్కొన్నారు. దేశంలోని అతి పెద్ద కార్యక్రమంలో ఒకటైన స్వచ్ఛ భారత్ లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యమైందని, అదే క్రమంలో ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గొప్ప విజయాలను అందుకోవచ్చని తెలిపారు. జిల్లాలో గడిపిన ఈ కొద్ది సమయం తనకెంతో మధురానుభూతిని అందించిందని తెలిపారు. ఇక్కడి ప్రజల ప్రేమ, ఆప్యాయతలను, అధికారుల ఆతిథ్యాన్ని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మాట్లాడుతూ.... తనను ఈ ప్రాంతం నుంచి రెండవ మహిళా పార్లమెంటేరియన్ గా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఒకప్పుడు ఈ జిల్లా రాష్ట్రంలో అత్యంత నిరుపేద జిల్లా అని, కానీ ఇప్పుడు రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా పేరొందిందని తెలిపారు. ఈ సందర్భంగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.... ఇతర ప్రాంతాలతో పోలిస్తే జనగామ జిల్లా అనేక ప్రత్యేకతలు కలిగి ఉందన్నారు. నిజాం, అతని అనుచరులకు వ్యతిరేకంగా అనేక విప్లవాత్మక ఉద్యమాలకు, ఆందోళనలకు జన్మస్థలం జనగామ అని, అదే సమయంలో అనేక సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంతం అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువని, ఈ ప్రాంతంలో మొదలైన ఆందోళనలు, ఉద్యమాలు తర్వాతి కాలంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వ్యాప్తి చెంది రాష్ట్రాన్ని ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు ప్రేమ, ఆప్యాయతలను పంచుతూ, మంచి సహృదయులని తెలిపారు. జిల్లా చిన్నది అయినప్పటికీ యువశక్తి కలిగిన జిల్లా అని తెలిపారు. అనంతరం జిల్లాకు చెందిన ప్రముఖ కవులు, కళాకారులు, ప్రఖ్యాతిగాంచిన జాతీయ, రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశమై, మాట్లాడారు. వారి కళలు, సాహిత్యం గురించి గవర్నర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు, కవులు, కళాకారులు, జాతీయ రాష్ట్ర పురస్కార గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీసులో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మని మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్, గవర్నర్ తెలంగాణ ప్రభుత్వం జనగామ జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ కి బిల్డింగు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేత.

## మడిపల్లి పెద్ద చెరువును కాపాడండి...!

**575 సర్వేనెంబర్ లో ఉన్న ఈ చెరువు విస్తీర్ణం 35 ఎకరాల 28 గుంటలు**



**జమ్మికుంట ఆగస్ట్ 29 (ప్రజామంటలు):** మడిపల్లి గ్రామంలో అస్సలు పెద్ద చెరువు అనేది సర్వే నంబర్ 575 లో ఉంది ఈ పెద్ద చెరువు పూర్తి విస్తీర్ణం 35 ఎకరాల 28 గుంటలు ఉంది. అసలు పెద్ద చెరువు వదిలిపెట్టి మా పట్టా భూములను కలిగి ఉన్న భూమిని ఇదే పెద్ద చెరువు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అసలు పెద్ద చెరువు కు గండి పడి శిథిలవస్తులో ఉంది దీనికి ఒక తూము, మత్తటి కలిగి ఉంది ఈ పెద్ద చెరువు గత 30 సంవత్సరలుగా ఖాళీగా ఉంది. మా పట్టభూమి కింద ఉన్న కేవలం రెండు ఎకరాల ఇరవై ఒక గుంటల విస్తీర్ణం ఉన్న శిఖం భూమిని పెద్ద చెరువు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అస్సలు పెద్ద చెరువు 575 లో (35-28) ముప్పై ఐదు ఎకరాల ఇరవై ఎనిమిది గుంటలు ఉంది దీనికి సంబంధించిన గతంలో ఉన్నత స్థాయి అధికారులు ( రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్.డి.ఓ & సర్వేయర్, వాళ్ళు వచ్చి సర్వే చేసి అసలు పెద్ద చెరువు సర్వే 575 ,( 35 -28) గుర్తించడం వీటికి సంబంధించిన ఆధారాలు మ్యాప్ తో సహా మా రైతుల దగ్గర ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బండి వినయ్, పైతరి రవి, పైతరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి ఆగస్ట్ 29 (ప్రజామంటలు) :** సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, అవడమైన మా అంధులను కూడా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ధర్మపురి పట్టణంలోని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం మండల నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రిలోని గదులు పరిశీలించి, మెడిసిన్స్, బెడ్స్, వైద్య సదుపాయాలు తదితర వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ధర్మపురిలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, ఆసుపత్రిలోని వైద్య పరికరాలు, బెడ్స్, ల్యాబ్, గదులను పరిశీలించి వైద్యులతో మాట్లాడటం జరిగిందని, మెడికల్ పరంగా కొంత ఎక్యుప్ మెంట్ అవసరం ఉందని, వైద్య సిబ్బంది కూడా తక్కువ ఉన్నారని, బెడ్ల సంఖ్య కూడా పెంచాలని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందనీ, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని, ఆసుపత్రి పరిసరాలు కూడా ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి అదనంగా కొంత వైద్య సిబ్బందిని కూడా నియమించే విధంగా చర్యలు తీసుకుంటామని, మాతా శిశు ఆసుపత్రి కూడా త్వరలోనే ప్రారంభించే విధంగా చొరవ చూపుతామని, వైద్య పరమైన ఎటువంటి సహకారం కావాలన్న అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మెడిసిన్స్ కూడా అందుబాటులో ఉంచాలని, వైద్య సేవలు అందించే విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వైద్య అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ ఆగస్ట్ 29 (ప్రజామంటలు) :** వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట టౌన్ మరియు మండల పరిధిలోని పలు గ్రామాలలోని కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ లబ్బిదారులకు సుమారు 40 లక్షల 4 వేల 640 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం. రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కు కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రతిపక్షాలు చెప్పే చెప్పుడు మాటలు పట్టించుకోవాలని మీకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకుని సమస్యను పరిష్కరిస్తాను హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్ కొండేటి అనిత మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండలాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న గౌడ్ తో పాటు మండల నాయకులు మరియు పలు గ్రామాల అధ్యక్షులు వర్ధన్నపేట మండల పరిధిలోని జిల్లా, మండల, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్ట్ 29 (ప్రజామంటలు) :** రాయికల్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఆకస్మికంగా సందర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఆసుపత్రిలో వార్డులలో తిరిగి రోగుల తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆసుపత్రి సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆసుపత్రిలో పలు సమస్యలు, మరుగు దొడ్ల సమస్య ఆసుపత్రి సిబ్బంది తెలపగా సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు గన్నే రాజీ రెడ్డి, డా. శశి కాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

**లేదంటే రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం**

**గాంధీకి వచ్చిన అఖిలపక్ష నాయకులు**

**గాంధీలో 5వ రోజుకి చేరిన బీసీ నేతల ఆమరణ దీక్ష**



**సికింద్రాబాద్ ఆగస్ట్ 29 (ప్రజామంటలు) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ అద్యక్షులు జక్కని సంజయ్ కుమార్, హిందూ బీసీ మహాసభ అద్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ లు గాంధీ ఆసుపత్రిలో చేస్తున్న ఆమరణ దీక్ష గురువారం నాటికి ఐదవ రోజుకి చేరింది. గురువారం అఖిలపక్ష నాయకులు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా అద్యక్షులు ఆనంద్ గౌడ్, అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనచారి, మాజీ రాజ్యసభ సభ్యులు హన్మంతరావు లు గాంధీకి వచ్చి, దీక్ష చేస్తున్న నేతలను పరామర్శించి, సంఘీ భావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దశాబ్దాల తరబడిగా అణచివేతకు గురవుతున్న బీసీలకు ఇప్పుడైన న్యాయం చేయాలన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై ప్రభుత్వం నిర్బంధనాలు విధించడం సరికాదన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వకపోతే రాష్ట్రమంతా అగ్నిగుండంగా మారడం ఖాయమన్నారు. కామారెడ్డి ఎన్నికల సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. దేశంలో కులగణన చేయాలంటున్న రాహుల్ గాంధీ మరి అధికారంలో ఉన్న తెలంగాణ లో కులగణన కార్యక్రమం ఇంకా ప్రారంభిచకపోవడానికి కారణమేమిటో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.



జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి గా నూతనంగా నియామకం అయిన ఎస్. కిషోర్

## రాణి అహల్యాబాయ్ హెూల్కర్ త్రీ శతాబ్ద జయంతి కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 29 (ప్రజామంటలు):** సామాజిక సమరసత వేదిక వారి ఆధ్వర్యంలో మహారాణి అహల్య భాయ్ హెూల్కర్ త్రీ శతాబ్ద జయంతి కార్యక్రమం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ జి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ....300 సంవత్సరాల క్రితం జన్మించిన అహల్య భాయ్ హెూల్కర్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మహేశ్వరం రాజ్యాన్ని పరిపాలించిన మహారాణి సామాజిక, ధార్మిక, రాజకీయ, వ్యాపార, ప్రజా పాలన వివిధ రంగాల్లో ఈ దేశానికి ఎనలేని సేవలు అందించారు. వారి జీవితం నేటి తరాలకు ఆదర్శప్రాయం అని చెప్పారు. సెప్టెంబర్ 1 ఆదివారం విఆర్ఎమ్ గార్డెన్స్ మెట్పల్లి పట్టణం నందు ఉదయం 9:30 నుండి ప్రారంభమయ్యే సమరసత సమ్మేళనం కార్యక్రమానికి అందరూ రావాలని ఆహ్వానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వేదిక జిల్లా కార్యదర్శి మంతె రాజేందర్ మరియు ఇబ్రహీంపట్నం విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవి ఏకగ్రీవం

## అధ్యక్షునిగా ఊటూరి నవీన్ కుమార్ ప్రమాణ స్వీకారం





**జగిత్యాల ఆగస్ట్ 29 (ప్రజామంటలు) :** జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఊటూరి నవీన్ కుమార్ ఏకగ్రీవం కాగా గురువారం స్థానిక వైశ్య భవన్లో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లింబాద్రి పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, పట్టణ, పలు వాడల అధ్యక్ష, కార్యదర్శులు, పూర్వ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ పెంచికల్ పేట్ వద్ద రోడ్డు ప్రమాదం

## స్పందించిన బిఆర్ ఎస్ యువనేత మొలుగు పూర్ణచందర్

## ఆసుపత్రికి క్షతగాత్రుల తరలింపు



**హుజురాబాద్ ఆగస్ట్ 29 (ప్రజామంటలు):** హుజురాబాద్ శివారులోని ఎల్కతుర్తి మండలం పెంచికల్ పేట సమీపంలో ఉన్న అన్నదాత సీడ్స్ వద్ద వరంగల్ కరీంనగర్ రహదారిపై గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. హనుమకొండ వైపు నుండి హుజురాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్.. అదే రూట్ లో వెళ్తున్న ఆటోను ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇదే సమయంలో డీసీఎం వెనుక వైపు నుండి తన కారులో వస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ యువ నేత మొలుగు పూర్ణచందర్ వెంటనే తన వాహనాన్ని నిలిపి క్షతగాత్రులను ఒక ప్రైవేటు అంబులెన్సు తెప్పించి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే ఆసుపత్రి వైద్యులను సిబ్బందిని కూడా అప్రమత్తం చేశారు. క్షతగాత్రులకు మంచి వైద్యం అందించాలని వైద్యులను సిబ్బందిని కోరారు. ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో వల్బాపూర్ తో పాటు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే మానవత్వంతో స్పందించి అంబులెన్స్ కు ఫోన్ చేసి ప్రభుత్వ 108 అందుబాటులో లేకపోవడంతో వెంటనే ప్రైవేటు అంబులెన్స్ తెప్పించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స కోసం కృషిచేసిన బి ఆర్ ఎస్ యువనేత మొలుగు పూర్ణచందర్ ను పలువురు అభినందిస్తున్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడల దోహదపడతాయి వొడితల ప్రణవ్




**హుజురాబాద్ ఆగస్ట్ 29 (ప్రజామంటలు) :** క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందని, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. హుజరాబాద్ మండలం లోని తుమ్మనపల్లి గ్రామంలో స్టంప్స్ బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామీణ క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయించి విద్యార్థులను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యువత సైతం చెడు మార్గంలో ప్రయాణించకుండా క్రీడల పట్ల ఆసక్తిని కనపరుస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ. తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి

## పెండింగ్ డిఎ లను విడుదల చేసి,పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి టి.పి.టి.యఫ్. డిమాండ్




**ధర్మపురి ఆగస్ట్ 29 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత నమోదు లో భాగంగా ధర్మపురి మండలంలోని పలు పాఠశాలలను సందర్శిస్తూ, సమస్యలను సేకరించిన ఉపాధ్యాయ నాయకులు అన్నిటిపై సమగ్ర నివేదిక ప్రయాభుత్వానికి సమార్పిస్తామని, తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్ మాట్లాడుతూ%ొ%. రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు, తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలుగా ఉన్న ఐదు డీఏ లను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ కమిటీ నివేదికను తెప్పించుకొని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేసి, వెంటనే ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేయాలని, 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ మరియు యూఆర్ఎస్ ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి కనీసం మూలవేతనం చెల్లించాలని, మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్ ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాల లను స్వాధీనం చేసుకొని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని, 317 జీవో ద్వారా మ్యూచ్ వల్ బదిలీ చేయబడిన ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలని, 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు మరియు పెండింగ్ లో ఉన్న 13 జిల్లాల స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల చంద్రశేఖర్, మండల బాధ్యులు నలువాల రాజేంద్రప్రసాద్,ఆసం శ్రీనివాస్, గుడిసె రమేష్, మధుసూదన్, బి. రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

**అంటువ్యాధులు, విష జ్వరాల భారి నుండి ప్రజలను రక్షించాలి**

**ఇప్పటివరకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు**

**డెంగ్యూ జ్వరంతో చనిపోయిన బాధితులకు 10 లక్షల రూపాయల ఎక్స్రేషియా ప్రకటించాలి**

**ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్య కిరణ్**



**హుజురాబాద్ ఆగస్ట్ 29 (ప్రజామాటలు):** తెలంగాణ రాష్ట్రంలో అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాటి నివారణకు చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని అందువల్ల తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని అల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్య కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు టైఫాయిడ్, చికెన్ గునియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విషజ్వరాల బారినపడి ఇబ్బందులు పడుతుంటే వాటిని పరిష్కరించవలసిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల, డాక్టర్ల, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషజ్వరాలు, అంటువ్యాధుల భారి నుండి ప్రజలను రక్షించడంలో వైద్య, ఆరోగ్యశాఖ పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా ఉండేందుకు అన్ని పట్టణాలు, గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. పీహెచ్సీ సెంటర్లలో 24గంటలు వైద్యం అందేలా చూడాలన్నారు. అన్ని గ్రామాలలో వైద్య, ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచార వైద్య బృందాల ద్వారా ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని గ్రామాలకు పారిశుద్ధ్య నిధులు కేటాయించి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అన్ని జిల్లా కేంద్రాలలోని ఆస్పత్రులలో, పిహెచ్సి సెంటర్లలో డెంగ్యూ నిర్ధారణ కిట్లను ఏర్పాటు చేయాలని కోరారు. డెంగ్యూ వ్యాధి వల్ల మృతి చెందిన కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్-గ్రేషియా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## ఓటరు జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి






**జగిత్యాల ఆగస్ట్ 29 (ప్రజామంటలు) :** పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుండి అయన అన్ని జిల్లా కలెక్టర్లతో పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... పంచాయతీ ఎన్నికల దృష్ట్యా మండల, జిల్లా అధికారులు ప్రతి గ్రామపంచాయతీలో ఓటర్ల వివరాలు సరిచూడలన్నారు.. ప్రతి గ్రామంలో 600 నుండి 650 ఓటర్లు ఉన్నట్లయితే, ప్రతి 50 మందికి ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఏలాంటి ఇబ్బందులు ఉన్న జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆ ఇబ్బందులను అధికమించాలని అన్నారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించాలని అన్నారు. ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించాలని వివరించారు. సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ను సిద్ధం చేయాలి అని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ.... కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి రఘువరన్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సుధన్, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి



**జగిత్యాల ఆగస్ట్ 29( ప్రజామంటలు) :** భారతీయ జనతా పార్టీ జగిత్యాల్ పట్టణ, జగిత్యాల రూరల్,మరియు అర్బన్ మండల సభ్యత్వ నమోదు వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... బిజెపి కార్యకర్త ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని డాక్టర్ బోగ శ్రావణి కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఆరు సంవత్సరలకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, సభ్యత్వ నమోదు చేయడం కార్యకర్త తన హక్కుగా భావించాలని తెలియజేశారు. ఇప్పుడు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ఆరు సంవత్సరాల వరకు మళ్లీ సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని కావున ప్రతి కార్యకర్త ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున సభ్యత్వం చేయించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి సభ్యత్వ నమోదు ప్రక్రియ దేశవ్యాప్తంగా ప్రారంభమవుతుంది, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని వారి సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటారు, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేస్తూ ప్రతి పోలింగ్ బూత్ లో 200 పైచిలుకు సభ్యత్వాలు అయ్యే విధంగా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. నరేంద్ర మోడీ పరిపాలన పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్లు, సీట్లు దానికి నిదర్శమని గుర్తు చేశారు. 11 కోట్ల పైచిలుకు సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి ఉన్నదని, గతంలో కంటే ఎక్కువ సభ్యత్వం నమోదు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ళ సత్యనారాయణ, జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, గిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, జిల్లా కార్యదర్శి పెద్ద గంగన్న, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, పట్టణ ఇంచార్జ్ మ్యాదరి అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్టినేని రమేష్, కౌడు వెంకన్న, జిల్లా అధికార ప్రతినిధి కుర్మా రమేష్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణపై మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**జగిత్యాల ఆగస్ట్ 29 (ప్రజామంటలు):** పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా జిల్లా మరియు మండల అధికారులు ప్రతి గ్రామ పంచాయతీలను విధిగా సందర్శించి ఓటర్ల వివరాలను (మెర్జింగ్ ప్రక్రియ) సరిగా జరిగే విధముగా సరిచూడలన్నారు. కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి వార్డు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవాలి . ఒక వార్డులో 650 ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్నట్లయితే అదనపు పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవాలి. ఏలాంటి ఇబ్బందులు ఉన్న జిల్లా ఎన్నికల యంత్రాంగం తెలియజేసి ఆ ఇబ్బందులను అధికమించాలని అన్నారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించాలని అన్నారు . ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించాలని వివరించారు . సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ను సిద్ధం చేయాలి అని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి రఘువరన్, జగిత్యాల, కోరుట్ల మెట్ పల్లి ఆర్డీవోలు మధు సుధన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్ మరియు జిల్లా తహసీల్దార్స్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



# సెయింట్ మేరీస్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం

**జనగామ ఆగష్టు 29 (ప్రజామంటలు) :** జనగామ జిల్లా కేంద్రంలోని హైదారాబాద్ రోడ్ లో గల సెయింట్ మేరీస్ పాఠశాలలో వ్యవహార భాషోద్యమ పిడుగు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని, మనదేశ ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా ఉపాధ్యాయులు మరియు వ్యాయమా ఉపాధ్యాయుల ఆద్వర్యంలో సంయుక్తంగా జాతీయా క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి పంతులు, ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు ప్రిన్సిపల్ జైమోన్ థామస్ పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపల్ జైమోన్ థామస్ మాట్లాడుతూ తెలుగు తల్లి భాష అని తెలుగు వారమైన మనం తెలుగులోనే మాట్లాడడానికి సిగ్గ పడకూడదని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి తెలుగు భాషా ఉపాధ్యాయుడు రంగరాజు ప్రసాద్ తెలుగు భాషా దినోత్సవం జరుపు కోవడానికి గల కారణాలను తెలుగు విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు భాష పై చిన్నారులు చెప్పిన కవితలు, పద్యాలు, వివిధ యాసలో మాట్లాడిన తీరు , నృత్యాలు ఆద్యంతం అలరించాయి. కార్యక్రమంలో ఉపాద్యాయులు రంగరాజు ప్రసాద్, శ్రీకాంత్ , జయపాల్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రమీల, సరిత, మమత, లలిత, విన్యా, ప్రవీణ, గుణవర్ధన్, నరసింహా, రాజు, హేమలత, రాజశేఖర్, సంపత్, నర్మద, కటకం జ్యోతి, నకీర్త నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.



# జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మొక్క నాటిన కాంత కుమారి




**గొల్లపల్లి ఆగస్ట్ 29 (ప్రజామంటలు) :** గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విశ్వ విఖ్యాత హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆహ్వానం మేరకు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్క నాటి, విద్యార్థులతో కాసేపు ఆటలు ఆడిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య, కళాశాల లెక్చరర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రముఖుల తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు

# అమ్మ భాషకు సేవ చేసిన తెలుగు పెద్దలకు కృతజ్ఞతలు

**అమరావతి,ఆగస్ట్29 (ప్రజామంటలు) :** తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని రాజకీయ ప్రముఖులంతా శుభాకాంక్షలు తెలియజేసారు. ఏపీ సీఎం చంద్రబాబు దేశ, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మహనీయులను నేడు తలచు కోవడం ద్వారా అమ్మ భాషకు సేవ చేసిన తెలుగు పెద్దలకు కృతజ్ఞతలు చెబుదామని ట్విటర్ వేదికగా చంద్రబాబు తెలిపారు. వారి అడుగు జాడల్లో నడుస్తూ మన భాషను సుసంపన్నం చేసుకుందామన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ముందు తరాలకు అందించే బృహత్ బాధ్యతను మనం తీసుకుందామన్నారు. అదే వారికి మనమిచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. తెలుగు వెలగాలని.. తెలుగు భాష వర్ధిల్లాలని కోరుకుంటూ దాని కోసం పని చేద్దామని చంద్రబాబు అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం తెలుగు భాషా దినోత్సవంపై స్పందించారు. తెలుగు భాష తీయదనాన్ని భావి తరాలకు అందిద్దామన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన మన అమ్మ భాషను గౌరవించు కొందామన్నారు. నవ తరానికి తెలుగు గొప్పదనాన్ని తెలియచేద్దామన్నారు. గ్రాంథికంలో ఉన్న తెలుగును వాడుక భాషకు తీసుకువచ్చి రచనలు చేయడం వల్లే భాషా సౌందర్యం ఇనుమడించిందని పవన్ అన్నారు. ఇందుకు వ్యావహారిక భాషోద్యమ



మూల పురుషుడు గిడుగు వెంకట రామమూర్తి చేసిన కృషి చిరస్మరణీయ మన్నారు. ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకొంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తికి అంజలి ఘటిస్తున్నానని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచి మన విద్యార్థులకు తెలుగు భాష నేర్పించడం ద్వారా మాతృ భాష విలువ తెలియడమే కాదు... వారి ఆలోచన పరిధి విస్తృతమవుతుందన్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లోనూ తెలుగు భాష వినియోగం పెంచే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. నిత్య వ్యవహారంలోనూ మన భాషకు పట్టం కట్టినప్పుడే తెలుగు భాషా దినోత్సవానికి సార్థకత చేకూరుతుందని పవన్ అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వాడుక భాషలో రచనలు ఉండాలని జీవితాంతం ఉద్యమించిన వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకోవడం, ఆ మహనీయుని కృషిని సమర్థించుకునే అవకాశం తెలుగువారిగా మనకు దక్కిందన్నారు. అమ్మ జన్మనిస్తే, మాతృభాష తెలుగు మన జీవితాలకు వెలుగునిస్తోందన్నారు. ఇంగ్లీషు మీడియం, విదేశాల్లో చదువు వల్ల తాను మొదట్లో తెలుగులో మాట్లాడేటప్పుడు పదాలు అటు ఇటు అయితే.. ఎంతో బాధపడేవాడినని నారా లోకేష్ తెలిపారు. అచ్చమైన తెలుగులో నిత్యం జనంతో మాట్లాడుతూ ఉంటే మాతృభాష మాధుర్యం ఎంత గొప్పదో తెలుస్తోందన్నారు. తన కుమారుడు దేవాన్ష్‌కి ప్రత్యేకంగా తెలుగు మాట్లాడటమే కాదు.. చదవటం, రాయటం కూడా నేర్పిస్తున్నానని లోకేష్ తెలిపారు. తెలుగువారిగా గర్వపడదాం.. తెలుగు భాష పరిరక్షణకు కృషి చేద్దామన్నారు. తెలుగు భాషని సుసంపన్నం చేస్తున్న తెలుగు ప్రజలందరికీ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నానని నారా లోకేష్ తెలిపారు.

# గణేశ్ ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష



**సికింద్రాబాద్ ఆగష్ట్ 29 (ప్రజామంటలు) :** రానున్న వినాయక నవరాత్సోత్సవాల వేడుకల ఏర్పాట్లు, తదితర అంశాలపై వివిద శాఖల అధికారులతో కలసి ఈస్ట్ జోన్ పరిధిలోని చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్ రెడ్డి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గణేశ్ వేడుకల సందర్భంగా చేపట్టవలసి పనులపై చర్చించారు. ఆయా ప్రాంతాల్లో చెత్త, చెదారాన్ని తొలగించాలని, చెట్ల కొమ్మలను తొలగించాలని, దారికి అడ్డంగా ఉండే ఎలక్ట్రికల్ వైర్ల తొలగింపు, రోడ్డు మరమ్మతులు, వాటర్, సీవరేజీ పనులు, క్రేన్ల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో చర్చించి, పలు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గణేశ్ నవరాత్రోత్సవాలు సాఫీగా జరిగేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. సమావేశంలో సికింద్రాబాద్ సర్కిల్ జీహెచ్ఎమ్సీ అధికారులు, ట్రాఫిక్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, ఆర్టీఏ, ఆర్ అండ్ బీ, వాటర్, సీవరేజీ బోర్డు, చిలకలగూడ డివిజన్ పరిధిలోని చిలకలగూడ, లాలాగూడ, వారాసిగూడ ఎస్హెచ్వో, ఎస్ఐలు పాల్గొన్నారు.

# భూ కుంభకోణాలపై సిసోడియా నివేదిక వచ్చే కేబినేట్‌లో చర్చించి చర్యలు

**ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్ కేంద్రంగా విశాఖ**

**విద్యాశాఖలో సంస్కరణలపై మేధావుల సూచనలు**

**విశాకలో మంత్రి లోకేశ్ వెల్లడి**

**విశాఖపట్టణం,ఆగస్ట్29 (ప్రజామంటలు) :** రాష్ట్రంలో జరిగిన భూ కుంభకోణాలపై సిసోడియా నివేదికపై వచ్చే కేబినెట్‌లో చర్చించి లెక్కలన్నీ బయటపెడతామని, అక్రమాలకు బాధ్యులైన అందరి పైనా చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేష్ తెలిపారు. వైసీపీ పాలనలో విశాఖలో రాజారెడ్డి రాజ్యంగా అమలైందని ఆయన ఆరోపించారు. బెదిరించి భూముల దోపిడీ చేశారని.. ఆ క్రమంలో నేరాలు జరిగాయన్నారు.విశాఖ పట్టణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు కేంద్రంగా మారుస్తామని మంత్రి పేర్కొన్నారు. ఆ దిశగా పెట్టుబడిదారులతో చర్చిస్తున్నామన్నారు. ఎన్డీఏకు ప్రజాక్షేత్రంలో మంచి తీర్పు వచ్చింది. ఇక కోర్టులో తీర్పు పెండింగ్‌లో ఉందన్నారు. ఓ పత్రిక తనపై తప్పుడు కథనాలు ప్రచురించిందని.. తప్పు చేసినట్టు ఆ పత్రిక ఒప్పుకోలేదని.. అందుకే 75కోట్లకు పరువు నష్టం దావా వేశానన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో పాత విధానం అమలు



చేస్తామని.. సెప్టెంబర్ 11న ముఖ్యమంత్రి సమక్షంలో ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అమలు మీద నిర్ణయం తీసుకుంటామన్నారు. అధికారం టీడీపీకి కొత్త కాదని.. తాను ఎప్పుడూ మంత్రిగా ఉన్నా ఖర్చులు అన్నీ తన సొంత డబ్బుతోనే పెడతానన్నారు. ప్రభుత్వం ఖర్చుతో కప్పు కాఫీ కూడా తాను తాగలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి లాగా తనకు ప్రజాధనం లూటీ చేయడం రాదని మంత్రి ఆరోపించారు. రుషికొండ, సర్వేరాళ్ల కోసం వందల కోట్లు దుర్వినియోగం చేశారని విమర్శించారు. రెడ్ బుక్‌ను ఖచ్చితంగా ఫాలో అవుతానని ముందే చెప్పానన్నారు. ఏ అధికారులు చట్టాన్ని ఉల్లంఘించారో వాళ్ళను వదిలిపెట్టనని చెప్పానని.. తప్పు చేయని వాళ్ళు ఎందుకు భయపడాలని ప్రశ్నించారు.సినీనటికి వేధింపులు వ్యవహారం బయటకు వచ్చిందని.. ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ఆ నటి వేదన చూస్తే అర్థం అవుతోందన్నారు. వాటిలో అధికారుల ప్రమేయం బయటకు వస్తుంది.. వాటి అన్నింటి మీద విచారణ జరగాలన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల స్కూలుకు వెళ్లే విద్యార్థుల సంఖ్య 35 లక్షలకు పడిపోయిందని ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షిస్తున్నామన్నారు.నాడు నేడు స్కీం.. మనబడి మన భవిష్యత్ పేరుతో కొనసాగుతుందన్నారు. సీబీఎస్ఈ కోర్సు పరీక్ష టఫ్‌గా ఉంటుందని.. వాళ్లకు సరైన ప్రిపరేషన్ కూడా పరీక్షలకు వెళ్లారని, అందుకే నెగటివ్ ఫలితాలు వస్తున్నాయన్నారు. విద్యావ్యవస్థలో సంస్కరణలు అవసరమని, వాటిని అమలు చేయడం కోసం ఉపాధ్యాయ సంఘాలు, మేధావుల అభిప్రాయాలను తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమల విస్తరణ, కొత్త పెట్టుబడుల కోసం పారిశ్రామిక వేత్తలతో మాట్లాడుతున్నామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

# ఎపిలో కొత్త మద్యం పాలసీ రూపకల్పన

## ఐదుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ

**అమరావతి,ఆగస్ట్29 (ప్రజామంటలు) :** ఏపీలో మద్యం పాలసీ రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఐదుగురు మంత్రులతో మద్యం విధానంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. ఈ సబ్



కమిటీలో సభ్యులుగా మంత్రులు కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవి కుమార్‌లు ఉండనున్నారు. ప్రస్తుతమున్న మద్యం పాలసీని కేబినెట్ సబ్ కమిటీ సమీక్షించనుంది. వివిధ రాష్టాల్లో ఉన్న మద్యం పాలసీలను మంత్రి వర్గ ఉపసంఘం అధ్యయనం చేయనుంది. మద్యం దుకాణాలు, బార్లు, బేవరేజెస్ కంపెనీల వంటి వాటిల్లో వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న విధానాలను పరిశీలించనుంది. ఇప్పటికే వివిధ రాష్టాల్లో పర్యటించి అధ్యయనం చేసి ఇచ్చిన అధికారుల నివేదికను మంత్రి వర్గం ఉప సంఘం పరిశీలించనుంది. మద్యం పాలసీ రూపకల్పనలో భాగంగా వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు కూడా తీసుకోనుంది.

# ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే

## కుట్ర త్వరలోనే వివరాలు బయట పెడతాం




**హైదరాబాద్,ఆగస్ట్29 (ప్రజామంటలు) :** ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి తమవద్ద ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తామని అన్నారు. కందుకూరులో 385 ఎకరాలు సర్వే నంబర్ 9లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారని.. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారని.. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పీఏల పేరుమీద భూములు కొంటున్నారన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడుతానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గిందని.. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డీకే అరుణను గెలిపించారని విమర్శించారు. మోదీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారన్నారు. రుణమాఫీపై తాము రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకని ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడే బాధ్యతను ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చారన్నారు. సీఎం స్థాయిలో ఉండి సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టడం నేరమని హరీశ్‌రావు అన్నారు. వక్రబుద్ధి ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయని.. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా..? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. కవిత బెయిల్ విషయంలో న్యాయం, ధర్మం గెలిచిందని.. ఈడీ, సీబీఐపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీతో పోరాటం.. కవితకు బెయిల్ వస్తే బీజేపీతో లాలూచీనా..? అంటూ నిలదీశారు. కవితకు బెయిల్ రావడాన్ని కేశవరావు స్వాగతించారన్నారు. బుద్ధ భవన్, జీహెచ్ఎంసీ కార్యాలయం నాలాపై ఉన్నాయని.. మొదట వాటిని కూల్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తమ ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి భవనాలు ఎలా కూలగొడుతారని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్, హోటల్స్, క్లబ్స్ దేని కింద ఉన్నాయని ప్రశ్నించారు. మీర్ఆలం, ఉప్పల్, రామంతాపూర్ చెరువులో పెద్దపెద్ద టవర్లు ఉన్నాయని.. అవన్నీ పట్టాభూములు.. వారికి పరిహారం ఇవ్వాలన్నారు. మంత్రి పొంగులేటి నివాసం నుంచి డ్రైనేజీ నీళ్లు ఎక్కడికి పోతున్నాయని.. ముఖ్యమంత్రి పరోక్షంగా తనమంత్రిని తిడుతున్నారా? అంటూ చురకలంటిం చారు. ప్రతిపక్షాలను టార్గె÷ట్ చేయడం మంచిదికాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే హైడ్రా పరిధిలోని ఆక్రమణలు కూల్చివేయాలన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, నాలాలపై ఉన్న ఆస్తులను కూల్చివేయాలన్నారు. కాళేశ్వరం మరమ్మతుల విషయంలో నాకే అవకాశం ఇస్తామన్నారని.. నేను సిద్ధపడితే రేవంత్‌రెడ్డి తోక ముడిచారని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి భూమిపూజ చేస్తే మంత్రులు కూడా లేరన్నారు.

# స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**కరీంనగర్,ఆగస్ట్29 (ప్రజామంటలు) :** కరీంనగర్‌లోని స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించు కొని కరీంనగర్‌లోని స్పోర్ట్స్ పాఠశాలలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ క్రీడా పాఠశాలకు ప్రభుత్వం నుంచి 25 లక్షల రూపాలను మంజూరు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్‌టీఎల్ కింద చెరువులు, నాలాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన కట్టడాలపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో హైడ్రాను ప్రతి జిల్లాలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఎంత వారినైనా ఉపేక్షించకుండా ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గంజాయి సరఫరా చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

# కన్నయ్యనాయుడుకు కీలక బాధ్యతలు

## జలవనరులశాఖ మెకానికల్ సలహాదారుగా నియామకం



**అమరావతి,ఆగస్ట్29 (ప్రజామంటలు) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర జలవనరులశాఖ మెకానికల్ సలహాదారుడిగా కన్నయ్యనాయుడును నియమించింది. ఈ మేరకు గురువారం నియమక ఉత్వర్వును జారీ చేసింది. ఇటీవల తుంగభద్ర డ్యాంకు చెందిన ఒక గేట్ కొట్టుకుపోయి నీరంతా సముద్రంలో కలిసి పోయింది. ఈ పరిస్థితుల్లో నీటిపారుదల రంగానికి చెందిన సీనియర్ ఇంజినీర్ కన్నయ్యనాయుడు సేవలను ప్రభుత్వం వినియోగించు కుంది. తుంగభద్ర డ్యామ్‌లో గల్లంతైన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ ఏర్పాటు దగ్గరుండి చేయించి నీటి వృథాను అడ్డుకున్నారు. డ్యాంల గేట్లు తయారీలో నైపుణ్యం ఉన్న సాగునీటి నిపుణులు కన్నయ్య నాయుడిని చంద్రబాబుతో పాటు మంత్రులు సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల గేట్ల విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం కన్నయ్యనాయుడిని సలహాదారుడిగా నియమించింది. ప్రాజెక్టు గేట్ల నిర్వహణలో ఆయన ప్రభుత్వానికి సలహాలు ఇవ్వనున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com